Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

శనివారం, సెప్టెంబరు 13, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## పంజాబ్ 'ఆప్' ఎమ్మెల్యేకు నాలుగేళ్ల జైలుశిక్ష



అమృత్‌సర్: పంజాబ్‌లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ఎమ్మెల్యే మంజీందర్ సింగ్ లాల్‌పురాకు తార్న్‌తరణ్ కోర్టు నాలుగేళ్ల జైలు శిక్ష విధించింది. 2013లో ఓ దళిత మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆయనపై కేసు నమోదైంది. ఈ ఘటనపై 12 ఏళ్లపాటు సుదీర్ఘంగా విచారణ జరిగింది. రెండు రోజుల క్రితం న్యాయస్థానం ఆయనను దోషిగా నిర్ధారించింది. శుక్రవారం శిక్ష ఖరారు చేసింది. మంజీందర్ సింగ్ పంజాబ్‌లోని ఖదూర్ సాహిబ్ అసెంబ్లీ స్థానం నుంచి 2022లో ఎమ్మెల్యేగా గెలిచారు. లైంగిక వేధింపుల కేసులో మంజీందర్ సింగ్‌తోపాటు మరో ఆరుగురు సైతం దోషులుగా తేలారు. వారికి సైతం నాలుగేళ్ల చొప్పున జైలుశిక్ష పడింది.

## గోదావరి పుష్కరాలకు శాశ్వత ఘాట్లు

### దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు

### పర్యాటక శాఖ, నీటిపారుదల, దేవాదాయశాఖలు కలిసి సమన్వయంతో పనిచేయాలి

### ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సిఎం దిశానిర్దేశం

హైదరాబాద్ : గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సిఎం దిశానిర్దేశం చేశారు. ఈ పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వ రకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్‌లను నిర్మించాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్‌లను ని ర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకేసారి రెండు లక్షల మంది స్నానాలు చేసేందుకు వీలుగా ఈ ఘాట్లు ఉండాలని ఆయన సూచించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో 2027, జూలైలో జరిగే గోదావరి పుష్కరా లు, ముందస్తు ప్రణాళికలపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మం త్రి కొండా సురేఖ, సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పా టు ఇతర ఆలయాల జాబితాను సిద్ధం చేయాల ని ముఖ్యమంత్రి ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల

(మిగతా 2వ పేజీలో)





## బొగ్గు వేలం ఎక్కడున్నా వెళ్తాం

### కొత్త బ్లాకులు రాకపోతే సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదం

### గత పాలకులు ఈ అంశాన్ని విస్మరించి వేలంలో పాల్గొనలేదు

### సత్తుపల్లి, కోయగూడెం బ్లాకులను కోల్పోయాం

### 60వేల కోట్ల రెవెన్యూ నష్టం వచ్చింది.. సింగరేణికి 15 వేల కోట్ల నష్టం

### గ్రీన్ హైడ్రోజన్ గురించి ఆలోచిస్తున్నాం: డిప్యూటీ సీఎం భట్టి


హైదరాబాద్: ఇకపై దేశంలో ఎక్కడ బొగ్గు గనుల వేలం జరిగినా సింగరేణి సంస్థ పాల్గొంటుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సింగరేణి పరిధిలో ఉన్న ప్రస్తుత గనులు తరిగిపోతున్నాయని, మరో పదేళ్ల తర్వాత కూడా ఇదే పరిస్థితి కొనసాగితే సంస్థ ఉనికికి కూడా ప్రమాదం పొంచి ఉందని, ఈ ప్రమాదం బారి నుంచి సింగరేణిని కాపాడుకొని నిలబెట్టుకునేందుకే ఈ నిర్ణ యం తీసుకున్నామని చెప్పారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే కె.విజయరమణారావు, సింగరేణి సీఎండీ బలరాం, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మిక సంఘాలతోపాటు బోర్డు విజ్ఞప్తి మేరకు

(మిగతా 2వ పేజీలో)




## బాణసంచాపై దేశవ్యాప్త నిషేధం ఉండాలి

ఢిల్లీకి మాత్రమే పరిమితం కారాదు: సీజేఐ



## కర్ణాటకలో విషాదం

## గణేష్ నిమజ్జనం వేళ ఎనిమిది మంది మృతి



## రాహుల్‌కు సిగ్గుందా?

::: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్:తెలంగాణలో జరుగుతున్న ఎంఎల్‌ఎ చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సిగ్గుపడాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. 'ఇది రాహుల్ గాంధీ జాతీయ స్థాయిలో లేవనెత్తుతున్న ఓటు చోరీ కంటే దారుణమైన నేరం' అని పేర్కొన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక, రాజ్యాంగ విరుద్ధమైన ప్రక్రియలో భాగస్వామి అయినందుకు రాహుల్ గాంధీకి సిగ్గుందా ? అని ప్రశ్నించారు. తెలంగాణలో కొనసాగుతున్న ఎంఎల్‌ఎల ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ అవలంబిస్తున్న విధానాలపై కెటిఆర్ ఎక్స్ వేదికగా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జాతీయ స్థాయిలో 'ఓటు చోరీ' గురించి నీతులు చెబుతున్న రాహుల్ గాంధీ, తెలంగాణలో

(మిగతా 2వ పేజీలో)


## జస్టిస్ సుశీల కర్కీకే పీఠం

### నేపాల్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా ప్రమాణ స్వీకారం

### దేశానికి మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా రికార్డు

### ఆరు నెలల్లోగా పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించే అవకాశం

కఠ్మాండు: కల్లోల నేపాల్ తాత్కాలిక ప్రధానమంత్రి ఎవరన్నదానిపై ఉత్కంఠకు తెరపడింది. రాజకీయ అనిశ్చితి ముగిసింది. నేపాల్ సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీల కర్కీ(73)ని పదవి వరించింది. తాత్కాలిక ప్రభుత్వ అధినేతగా ఆమె శుక్రవారం రాత్రి ప్రమాణ స్వీకా రం చేశారు. హిమాలయ దేశానికి మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించారు. అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ ప్రెసిడెంట్ ఆఫీసు లో ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యక్షుడు రామ్‌సహాయ్ యాదవ్, సుప్రీంకోర్టు ప్ర ధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రకాశ్‌మన్‌సింగ్ రావత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన తాత్కాలిక ప్రభుత్వం ఆరు నెలల్లోగా పార్లమెంట్ ఎన్నిక లు నిర్వహిస్తుందని రామచంద్ర పౌడెల్ చెప్పారు. నేపాల్‌లో సోషల్ మీడియాపై నిషేధాన్ని వ్యతిరేకిస్తూ యువత చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారడం, ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలీ రాజీనామా చేయడం తెలిసిందే. తాత్కాలిక ప్రధానమంత్రి ఎంపికపై జెన్ జెడ్ ప్రతినిధులతో జరిగిన చర్చలు శుక్రవారం కొలిక్కి వచ్చాయి. జస్టిస్ సుశీల కర్కీకి జెన్ జెడ్ మద్దతు లభించింది. ఎక్కువ మంది ఆమె వైపే మొగ్గు చూపారు. అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్, ఆర్మీ చీఫ్, జెన్ జెడ్ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చల్లో జస్టిస్ సుశీల ఎంపికకు ఆమోదముద్ర వేశారు. దాదాపు ఏకాభిప్రాయం కుదిరినట్లు తెలసింది. నేపాల్ సుప్రీంకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా ఆమె ఇప్పటికే రికార్డుకెక్కారు. తాత్కాలిక ప్రధానమంత్రి హోదాలో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. నేపాల్ పార్లమెంట్‌ను రద్దు చేయాల్సిందిగా తొలి కేబినెట్ సమావేశంలో అధ్యక్షుడికి సిఫార్సు చేయనున్నారు. ఈ మేరకు జెన్ జెడ్ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో ఒప్పందం కుదిరింది. దేశంలో అవినీతి



అరికట్టాలని యువత ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు.

**వ్యవసాయ కుటుంబం నుంచి..**

జస్టిస్ సుశీల 1952 జూన్ 7న తూర్పు నేపాల్‌లోని బిరాట్‌నగర్‌లో సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఈ ప్రాంతం ఇండియా సరిహద్దులోనే ఉంది. ఆమెకు భారత్‌తో ఎంతో అనుబంధం ఉంది. 50 ఏళ్ల క్రితం భారత్‌లోని బనారస్ హిందూ యూనివర్సిటీలో చదువుకున్నారు. పొలిటికల్ సైన్స్‌లో పీజీ పూర్తిచేశారు. అనంతరం నేపాల్‌లో

(మిగతా 2వ పేజీలో)

## యూరియా వస్తోంది

::: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

హైదరాబాద్: రాష్ట్రానికి మరో నాలుగు రోజుల్లో 27,650 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. యూరియా సరఫరాలపై వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్ గోపి, కమిషనరేట్ అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని రామగుండం ఎరువుల కర్మాగారం(ఆర్ఎఫ్‌సిఎల్) తిరిగి పునరుద్ధరించేలా

(మిగతా 2వ పేజీలో)



## మళ్లీ జనహిత పాదయాత్ర

### నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈసారి యాత్ర

### 16న హైదరాబాద్‌కు రానున్న మీనాక్షి నటరాజన్

### 15న నిర్వహించాల్సిన కామారెడ్డి సభ వాయిదా

### రేపు పీసీసీ క్రమశిక్షణ కమిటీ సమావేశం

# గోదావరి పుష్కరాలకు శాశ్వత ఘాట్లు

సమీపంలో ఉన్న గోదావరి పరీవాహక ఆలయాలకు ఎక్కువ ప్రా ధాన్యం ఇవ్వాలని సిఎం సూచించారు. ప్ర స్తు తం ఉన్న ఘాట్‌లను విస్తరించడంతో పాటు రో డ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పుష్కరాల సమయంలో దాదాపు రెండు లక్షల మంది ఒకేసారి స్నానాలు ఆచరించేందుకు వీలుగా సౌ కర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి ఆలయానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వేర్వేరు డిజైన్‌లలో ఘాట్లు నిర్మించాలని ఆయన పేర్కొన్నారు. ఇందు కోసం పర్యాటక శాఖతో పాటు నీటిపారుదల, దేవాదాయశాఖలు కలిసి సమన్వయంతో పనిచేయాలని సిఎం సూచించారు. రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని సిఎం రేవంత్ ఆదేశించారు. అదే క్రమంలో పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సిఎం రేవంత్ సూచించారు. 2027లో జూలై 23వ తేదీ నుంచి ప్రా రంభం కానున్న గోదావరి పుష్కరాలకు వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సిఎం ఆదేశించారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీరం వెంట దాదాపు 74 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు అన్ని ప్రధాన ఆలయాల వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకని వాటిని మొ దటగా అభివృద్ధి చేయాలని సిఎం ఆదేశించా రు. ఆలయాల అభివృద్ధితో పాటు ఆయా ప్రాం తాల్లో శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నారు. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వా హనాల పార్కింగ్, త్రాగునీరు, స్నానాల ఘా ట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. మహా కుంభమేళాతో పా టు గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల



రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని సూచించారు. గో దావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాలను సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు నివేదికలు సిద్ధం చేసుకోవాలని ఆయన చెప్పారు. అలాగే స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. పు ష్కరాల ఏర్పాట్లకు కేంద్రం ప్రభుత్వ ప్రాయోజి త పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్‌తో పాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలతో సమన్వయం ఉండే పనులు గుర్తించి, వాటికి అవసరమైన అనుమతులు తీ సుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ద క్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో ప ర్యాటక, నీటి పారుదల, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సిఎం ఆదేశించారు.

# బొగ్గు వేలం ఎక్కడున్నా వెళ్తాం

ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. 'కేంద్ర బొగ్గు గనుల శాఖ నిర్వహించే వేలంలో పాల్గొనకుండా గత పాలకులు నిర్ణయం తీసుకున్నారు. దీంతో సత్తుపల్లి, కోయగూడెం మైనింగ్ బ్లాకులు ప్రైవేటు వ్యక్తులకు దారాధత్తమయ్యాయి. తద్వారా రాష్ట్రానికి రూ.60వేల కోట్ల రెవెన్యూ నష్టం వచ్చింది. సింగరేణి సంస్థకు రూ.15వేల కోట్లు నష్టం కలిగింది. బొగ్గు గనుల వేలంలో పాల్గొంటే అటు సింగరేణితోపాటు ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుంది. సింగరేణికి కొత్త బ్లాకులు వస్తాయి. రాష్ట్రానికి రాయల్టీ రూపంలో ఆదాయం వస్తుంది. సింగరేణి మనుగడ దృష్ట్యా ఇకపై ఎక్కడ బొగ్గు గనుల వేలం జరిగినా పాల్గొనాలని నిర్ణయించాం.'అని భట్టి చెప్పారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ బొగ్గు గనుల వేలంలో పాల్గొంటే కలిగే లాభాలు, పాల్గొనకపోవడం కారణంగా జరిగే నష్టాలు, ఇతర రాష్ట్రాల్లో గనుల వేలం జరిగిన తీరును గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సింగరేణి వ్యాపార విస్తరణలో భాగంగా కర్ణాటక రాష్ట్రంలో రాగి, బంగారం తవ్వకాల లైసెన్స్‌ను సింగరేణి సంస్థ సాధించిందని భట్టి చెప్పారు. రాయచూర్, దేవదుర్గ్ బెల్టు లో రాగి, బంగారం బ్లాకులను వేలంలో దక్కించుకున్నా మని తెలిపారు. త్వరలోనే అన్వేషణ పనులు ప్రారంభిస్తా మన్నారు. ఈ ప్రాంతంలో భవిష్యత్‌లో జరిగే రాగి, బంగారం తవ్వకాలకు 37.75 శాతం రాయల్టీ వస్తుందని, ఇది సింగరేణి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని వెల్లడించారు. సింగరేణి గ్లోబల్ పేరుతో ఖనిజ రంగంలోకి థర్మల్, సోలార్, గ్రీన్ ఎనర్జీ రంగాలపై సింగరేణి దృష్టి సారించిందని భట్టి అన్నారు. దేశంలోనే కాక ప్రపంచంలో ఎక్కడ విలువైన ఖనిజాల వేలం జరిగినా పాల్గొనాలని, ఇందుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలపై నివేదిక ఇచ్చేందుకు ఓ కన్సల్టెంట్ కమిటీని నియమించినట్టు ఆయన చెప్పారు. గ్రీన్‌హైడ్రోజన్ పై కూడా దృష్టి సారించి సింగరేణి పనిచేస్తుందని, సింగరేణి గ్లోబల్ పేరుతో విలువైన ఖనిజాల రంగంలోకి ప్రవేశిస్తామని ఆయన వెల్లడించారు. సింగరేణి సీఎండీ బలరాం మాట్లాడుతూ భవిష్యత్‌లో జరిగే వేలంలో పాల్గొని కొత్త బ్లాకులు సాధించడం ద్వారా సంస్థ మనుగడకు ఇబ్బంది ఉండదన్నారు. ఈ దిశలో నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతున్నామన్నారు.

**ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా హైదరాబాద్ : సీఐఐ అవార్డుల ప్రదానంలో డిప్యూటీ సీఎం**

హైదరాబాద్: హైదరాబాద్ మహానగరం ఐటీ నుంచి.. లైఫ్ సైన్సెస్ వరకు అధునాతన తయారీ పరిశ్రమలతో ప్రపంచ పెట్టుబడులకు కేంద్రంగా మారిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హైదరాబాదు సోమాజిగూడలోని ఒక ప్రైవేట్ హోటల్లో శు క్రవారం సాయంత్రం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సౌత్ రీజియన్ నిర్వహించిన చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్స్ లీడర్‌షిప్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం నలుమూలల నుంచి తెలంగాణలో కంపెనీలు ఏర్పాటు చేసేందుకు సీఎఫ్‌వో కీలక భూమిక పోషించాలని కోరారు. కార్యక్రమంలో సీఐఐ దక్షిణ ప్రాంత డైరెక్టర్ దేవ్‌జ్యోతి, సీఐఐ తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, సైయంట్ చైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

# మళ్లీ జనహిత పాదయాత్ర

### నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈసారి యాత్ర

### 16న హైదరాబాద్‌కు రానున్న మీనాక్షి నటరాజన్

### 15న నిర్వహించాల్సిన కామారెడ్డి సభ వాయిదా

### రేపు పీసీసీ క్రమశిక్షణ కమిటీ సమావేశం

హైదరాబాద్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్ర మళ్లీ ప్రారంభం కానుంది. ఈ నెల 16వ తేదీన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ రాష్ట్రానికి వస్తున్నారని, ఆ తర్వాత జనహిత పాదయాత్ర ప్రారంభమవుతుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. షెడ్యూల్ ప్రకారం నల్లగొండ, మహబూబ్‌నగర్‌లో ఈసారి యాత్ర జరగనుంది. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆయా జిల్లాల నేతలకు ఇప్పటికే టీపీసీసీ ఆదేశాల్చింది. ఈ నెల 16న హైదరాబాద్‌కు రానున్న మీనాక్షి వారం పాటు ఇక్కడే ఉంటారని సమాచారం. జనహిత పాదయాత్రలో పాల్గొనడంతోపాటు ఈ దఫా పర్యటనలో ఆమె కీలక సమావేశాలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా క్షేత్రస్థాయి పార్టీ నాయకత్వానికి నామినేటెడ్ పోస్టుల కేటాయింపు ఈసారి క్లియర్ అవుతుందని సమాచారం. అందుకోసం ఆమె మరోమారు సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమవుతారని తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి వచ్చేవారంలో



కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం నిర్వహించనుంది. ఇప్పటివరకు బస్తీలు, వార్డులవారీ సమావేశాలకు పరిమితమైనా వచ్చే వారంలో నియోజకవర్గ స్థాయిలో పెద్ద సభను నిర్వహించాలని, ఈ సభకు సీఎం రేవంత్‌తోపాటు మీనాక్షి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రులు పాల్గొనేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో స్థానిక నేతలతో పాటు ఇన్‌చార్జిలుగా ఉన్న మంత్రులు, కార్పొరేషన్ల చైర్మన్లతో కూడా మీనాక్షి ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని గాంధీభవన్ వర్గాల సమాచారం. కాగా, పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్‌గౌడ్ పదవి చేపట్టి ఏడాది అవుతున్న సందర్భంగా ఈ నెల 15వ తేదీన కామారెడ్డిలో నిర్వహించ తలపెట్టిన బీసీల సమరభేరి సభ వాయిదా పడింది. భారీ వర్ష సూచన కారణంగా సభను వాయిదా వేశామని, తిరిగి ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే తెలియజేస్తామని గాంధీభవన్ వర్గాలు వెల్లడించాయి. ఇక, పార్టీ క్రమశిక్షణ వ్యవహారాలపై చర్చించేందుకు ఎంపీ మల్లు రవి అధ్యక్షతన టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఆదివారం భేటీ కానుంది.

## నేడు మణిపూర్‌లో ప్రధాని పర్యటన

### అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించనున్న ప్రధానమంత్రి



ఇంఫాల్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో పర్యటించనున్నారు. 2023లో రెండు జాతుల మధ్య ఘర్షణ మొదలైన తర్వాత ప్రధాని మణిపూర్‌లో అడుగుపెడుతుండడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. రూ.1,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన ప్రారంభిస్తారని, రూ.7,300 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పునీత్‌కుమార్ గోయల్ శుక్రవారం తెలిపారు. చురాచాంద్‌పూర్, ఇంఫాల్‌లో ఘర్షణల్లో నిరాశ్రయులైన ప్రజలతో మోదీ సమావేశమవుతారని వెల్లడించారు. రెండు ర్యాలీల్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని పేర్కొన్నారు. మోదీ పర్యటన అనంతరం రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొంటాయని, ప్రగతి వేగవంతం అవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. మణిపూర్ సమగ్ర, సుస్థిర అభివృద్ధికి ప్రధానమంత్రి కట్టుబడి ఉన్నట్లు ఆయన కార్యాలయం స్పష్టంచేసింది. మణిపూర్‌లో నరేంద్ర మోదీ రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం, సివిల్ సెక్రటేరియట్‌ను ప్రారంభించబోతున్నారు. అలాగే మణిపూర్ ఇన్ఫోటెక్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. మణిపూర్ కేవలం సరిహద్దు రాష్ట్రం కాదని.. యాక్ట్ ఈస్ట్ పాలసీకి ఒక మూలస్తంభమని, సౌత్‌ఈస్ట్ ఆసియాకు ముఖద్వారమని పునీత్‌కుమార్ గోయల్ పేర్కొన్నారు. ప్రధాని మోదీకి స్వాగతం పలకాలని, ఆయన నిర్వహించే సభల్లో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## బెయిల్ పిటిషన్‌పై రెండు నెలల్లోగా తేల్చాలి

### ::: హైకోర్టులకు సూచించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: సాధారణ, ముందస్తు బెయిల్ పిటిషన్ల విచారణను దీర్ఘకాలంపాటు ఆలస్యం చేయడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇటువంటి చర్య న్యాయాన్ని నిరాకరించడమే కాదు, రాజ్యాంగ హక్కులను నిరాకరించడం కూడా అవుతుందని పేర్కొంది. బెయిల్ పిటిషన్లు దాఖలైన తేదీ నుంచి రెండు నెలల్లోగా వాటిపై నిర్ణయాన్ని వెలువరించాలని హైకోర్టులకు ఆదేశాలు జారీ చేసింది. వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన దరఖాస్తులను ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచలేమని జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం తెలిపింది. తమ పరిధిలోని దిగువ కోర్టుల్లోనూ బెయిల్ పిటిషన్లపై సత్వర నిర్ణయాలు తీసుకునేలా పర్యవేక్షించాలని హైకోర్టులకు సూచించింది. దీనిపై తగు మార్గదర్శకాలను జిల్లా కోర్టులకు పంపించాలని ఆదేశించింది. దర్యాప్తు సంస్థలు కేసుల దర్యాప్తును త్వరితగతిన ముగించాలని ధర్మాసనం కోరింది. మోసం కేసులో తన పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌ను బాంబే హైకోర్టు తోసిపుచ్చడాన్ని సవాల్ చేస్తూ ఓ వ్యక్తి వేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం పైవిధంగా స్పష్టతనిచ్చింది.



## బాణసంచాపై దేశవ్యాప్త నిషేధం ఉండాలి

### :::ఢిల్లీకి మాత్రమే పరిమితం కారాదు: సీజేఐ

న్యూఢిల్లీ: బాణసంచా వినియోగంపై దేశ రాజధాని ఢిల్లీ(ఎన్‌సీఆర్)లో మాత్రమే ప్రత్యేకంగా నిషేధం ఎందుకు విధించాలని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఢిల్లీలోని కొందరు ధనవంతులు మాత్రమే స్వచ్ఛమైన గాలికి అర్హులా? దేశంలోని ప్రజలంతా స్వచ్ఛమైన గాలి పీల్చుకునేందుకు అర్హులేనని పేర్కొంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)జస్టిస్ బీఆర్ గవాయ్ సారథ్యంలోని ధర్మాసనం శుక్రవారం దేశ రాజధాని ప్రాంతంలో బాణసంచా వినియోగాన్ని నియంత్రించాలంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టింది. 'ఎన్‌సీఆర్ పరిధిలోని నగరాల్లో ప్రజలకు మాత్రమే పరిశుభ్రమైన గాలికి అర్హులా? మిగతా నగరాల్లోని పౌరులకు ఎందుకు కారు? ఇక్కడ ఎలాంటి విధానముందో దేశవ్యాప్తంగానూ అదే ఉండాలి. ఉన్నత పౌరులుంటున్నారనే కారణంతో ఢిల్లీకి ప్రత్యేకంగా ఒక విధానాన్ని రూపొందించలేం. గత శీతాకాలంలో అమృతసర్ వెళ్లాను. గాలి కాలుష్యం అక్కడ ఢిల్లీ కంటే దారుణంగా ఉంది. బాణసంచాపై నిషేధమే విధించాల్సి వస్తే, అది దేశమంతటా ఉండాలి'అని సీజేఐ పేర్కొన్నారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు గ్రీన్ క్రాకర్స్‌ను తక్కువ రసాయనాలను వినియోగించి రూపొందించే విధానంపై నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(నీరి) కసత్తు చేస్తోందని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం బాణసంచా తయారీ, విక్రయాల లైసెన్సులపై యథాతథ పరిస్థితిని కొనసాగించాలని పేర్కొన్న ధర్మాసనం..తదుపరి విచారణను 22వ తేదీకి వాయిదా వేసింది.

## కర్ణాటకలో విషాదం..

### గణేష్ నిమజ్జనం వేళ ఎనిమిది మంది మృతి

బెంగళూరు: కర్ణాటకలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. వినాయక నిమజ్జన వేడుకల్లో అపశృతి కారణంగా ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. కాగా, గణేష్ నిమజ్జన ఊరేగింపుపైకి ఓ లారీ దూసుకుపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. వివరాల ప్రకారం.. కర్ణాటకలోని హసన్ జిల్లాలో ఉన్న మొసలె హొసహళ్లి రైల్వే గేటు సమీపంలో జరిగింది. మొసలె హొసహళ్లి, హిరెహళ్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వినాయక నిమజ్జనం కోసం శోభాయాత్ర నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో అతివేగంతో, నిర్లక్ష్యంగా వచ్చిన కార్గో లారీ.. అక్కడున్న భక్తులపైకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో మొదట ఓ బైక్‌ను ఢీకొట్టి, ఆ తర్వాత డివైడర్‌ను ఢీకొని, చివరకు ఊరేగింపులో ఉన్న భక్తులను చిదిమేసింది. ఈ ఘటనతో వేడుకలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘోర ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో నలుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. మృతుల్లో ఐదుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు ఉన్నారని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో మరో 20 మంది తీవ్రంగా గాయపడటంతో వారిని హసన్, హొళెనరసిపుర పట్టణాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆగ్రహంతో ఊగిపోయిన స్థానికులు, లారీ డ్రైవర్ భువనేశ్‌ను బయ టకు లాగి చితకబాదారు. ప్రస్తుతం అతను కూడా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు బయటకు వచ్చాయి.

## యూరియా వస్తోంది

మరోసారి కేంద్రాన్ని కోరాలని అధికారులను ఆదేశించారు. రా ష్ట్రంలోని రైతులకు అవసరమైన ఎరువుల సరఫరా నిరంతరంగా కొనసాగించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని మంత్రి తెలిపారు. బుధవారం ఒక్కరోజే పలురకాల కంపెనీల నుంచి 11, 930 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరుకుందన్నారు. గత రెండు రోజులుగా రాష్ట్రానికి 23000 మెట్రిక్ టన్నులు యూరియా వచ్చిందని, శనివారం వరకు సిఐఎల్, ఐపిఎల్, ఆర్‌సిఎఫ్, జిఎస్‌ఎఫ్‌సి, ఎస్‌పిఐసి కంపెనీల ద్వారా మరో 5,680 మెట్రిక్ టన్నులు రానున్నాయని మంత్రి వెల్లడించారు. దీంతో పాటు రాబోయే నాలుగు రోజుల్లో ఐఎఫ్‌ఎఫ్‌సివో, ఎంసిఎఫ్‌ఎల్, సిఐఎల్ కాకినాడ, ఎస్‌పిఐసి, క్రిబ్కోలతో పాటు కంపెనీల నుంచి 27,650 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి రానున్నదని మంత్రి వివరించారు. ప్రస్తు తం రాష్ట్రానికి వివిధ ఎరువుల కంపెనీల నుంచి 11 రేకులు రవాణాలో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ ఎరువులు మిర్యాలగూడ, కరీంనగర్, మంచిర్యాల, పెద్దపల్లి, ఆదిలాబాద్, తిమ్మాపూర్, వరంగల్, సనత్ నగర్ రైల్వే రేక్ పాయింట్లకు చేరుకుంటాయని, క్రమంగా జిల్లాలకు చేరుతాయని తెలిపారు. దీంతో పాటు 12 నుంచి 18వ తేదీ వరకు మరో 11 రేకులు రాకకు ప్రణాళిక సిద్దం చేశామని మంత్రి వెల్లడించారు. రైతులకు ఎరువుల పంపిణీ అంతరాయం లేకుండా ఉండేందుకు రైతు వేదికలలో సేల్ పాయింట్లు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను ఇప్పటికే ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఎరువులు రాగానే వాటిని వెంటనే రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## రాహుల్‌కు సిగ్గుందా?

జరుగుతున్న 'ఎంఎల్‌ఎల చోరీ' గురించి మాట్లాడకపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. బిఆర్‌ఎస్ టికెట్లపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంఎల్‌ఎలు, ఇప్పుడు తాము పార్టీ మారలేదంటూ చేస్తున్న వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు.

**15నుంచి వృత్తి విద్యా కళాశాలలు నిరవధిక బంద్**

ఇంత బహిరంగంగా, సిగ్గు లేకుండా జరుగుతున్న ఫిరాయింపు రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ భాగస్వామ్యాన్ని చూసి రాహుల్ గాంధీ సిగ్గుపడాలని విమర్శించారు. పార్టీ మారిన ప్రతి ఎంఎల్‌ఎను రాహుల్ గాంధీతో సహా అనేక మంది కాంగ్రెస్ నేతలు స్వయంగా కలిసి, వారితో దిగిన ఫోటోలను కెటిఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. వీళ్ళను మీరు గుర్తుపట్టగలరా%" % అంటూ ఆ ఫోటోలను చూపిస్తూ రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ ఎద్దేవా చేశారు. బిఆర్‌ఎస్ టికెట్ మీద గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎంఎల్‌ఎలు, ఇప్పుడు తాము కాంగ్రెస్‌లో చేరలేదని చెప్పడాన్ని ప్రశ్నించారు. 'అది కాంగ్రెస్ కండువా కాదు అని అంటున్నారు, మీరు దీన్ని ఒప్పుకుంటారా..?' అంటూ రాహుల్ గాంధీని నిలదీశారు. 'ఇది ఎంఎల్‌ఎల చోరీ కాకపోతే ఇంకేమిటి?' అంటూ రాహుల్ గాంధీపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటు చోరీ గురించి రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలకంటే, ఎంఎల్‌ఎల చోరీ కూడా చిన్న నేరం కాదని వ్యాఖ్యానించారు.

## జస్టిస్ సుశీల కర్కికే పీఠం

న్యాయ విద్య అభ్యసించి, న్యాయవాద వృత్తిలోకి అడుగుపెట్టారు. 2016 జూలైలో నేపాల్ సుప్రీంకోర్టులో 24వ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 11 నెలల పాటు ఆ పదవిలో కొనసాగారు. జస్టిస్ సుశీల తల్లిదండ్రులకు మొత్తం ఏడుగురు సంతానం కాగా, అందరికంటే ఆమె పెద్ద. ప్రముఖ నేపాలీ కాంగ్రెస్ నాయకుడు దుర్గాప్రసాద్ సుబేదీని జస్టిస్ సుశీల పెళ్లిచేసుకున్నారు. బనారస్ హిందూ యూనివర్సిటీలో చదువుకుంటున్న సమయంలోనే వారిద్దరికీ పరిచయం ఏర్పడింది. జస్టిస్ సుశీల పలు పుస్తకాలు రచించారు. నేపాల్‌లో జరుగుతున్న హింసాకాండలో మృతుల సంఖ్య 51కి చేరింది. వీరిలో ఒక భారతీయ మహిళ, ముగ్గురు పోలీసులు సైతం ఉన్నట్లు పోలీసులు శుక్రవారం ప్రకటించారు. 36 మృతదేహాలకు శుక్రవారం త్రిభువన్ యూనివర్సిటీ టీచింగ్ హాస్పిటల్‌లో పోస్టుమార్టం ప్రారంభించారు. నేపాల్‌లో జరిగిన హింసాకాండలో మరణించిన భారతీయ మహిళను రాజేశ్‌దేవి(55)గా గుర్తించారు. ఆమె స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్. ఆమె బస చేసిన కత్మాండు హోటల్‌కు మంగళవారం ఆందోళనకారులు నిప్పుపెట్టారు. బయటపడేందుకు ప్రయత్నిస్తూ ఆమె మంటల్లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోయారు. రాజేశ్‌దేవి భర్త రామ్‌వీర్‌సింగ్ సైనీ హోటల్ కిటికీ నుంచి దూకి ప్రాణాలతో బయటపడ్డారు. నేపాల్‌లో గత వారం రోజుల్లో ఘర్షణల్లో మృతిచెందినవారిలో 19 మంది విద్యార్థులు ఉన్నారు. మొత్తం 1,700 మంది గాయపడ్డారు. హింసాకాండ శు క్రవారం తగ్గుముఖం పట్టింది. ఆందోళనకారులు శాంతించారు. జనజీవనం సాధారణ స్థితికి చేరుకుంటోంది.




# ముస్లిం బస్తీకి నూతనంగా షేర్ గల్లిగా నామకరణం

## బోర్డును ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం, ముద్దం నరసింహ యాదవ్

కంటోన్మెంట్: సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హస్మత్ పెట్ ప్రాంతంలో ఉన్న పురాతన ముస్లిం కుటుంబాలు నివాసముండే బస్తీకి షేర్ గల్లీ గా నామకరణం చేసినట్లు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మక్కల నర్సింగ్ రావు తెలిపారు. ఈ సందర్భంగా అల్తాఫ్ రాజా ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తి నామకరణ బోర్డును కూకట్ పల్లి శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ బస్తీకి తిరిగి నూతన నామకరణం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. మక్కల నర్సింగరావు మాట్లాడుతూ నీతి నిజాయితీలతో గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే నివాసం ఉంటున్న ముస్లిం కుటుంబాలు షేర్ గల్లీ పేరుకు సరిగ్గా సరిపోతారని అన్నారు. ఈ ఆదివారం జరగబోయే మిలాద్ ఉన్నబి ర్యాలీకి తాము కూడా హాజరుకానున్నట్లు ర్యాలీలో పెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో శాంతి యుతంగా ర్యాలీ నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, సయ్యద్ ఇజాజ్ భాయ్, డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ బాయ్, జనరల్ సెక్రెటరీ మేకల హరినాథ్, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు మట్టి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, మైనారిటీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బద్రుక కాలేజీలో డాక్టర్ లక్కరాజు నిర్మలను ఘనంగా సత్కారం

నాచారం (వాయిస్ టుడే):కాళోజీరావు సభలో శుక్రవారం బద్రుక కాలేజీలో తెలుగు ప్రాధాన్యత ఆధ్యాత్మికతలో గల సైన్స్ విశ్వ నియమాలు విశ్వ రహస్యాల గురించి తెలుపుతూ మోటివేషన్ స్పీచ్ ఇచ్చారు ఈ సందర్భంగా బద్రుక కాలేజీ వారు డాక్టర్ లక్కరాజు నిర్మల ను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం నిరంతర ప్రక్రియ

### సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ల పద్మారావు గౌడ్....

### వివిధ అభివృద్ధి పనులు ప్రారంభం....

సికింద్రాబాద్, సెప్టెంబరు 12 ( వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజా సమస్యల పరిష్కారం నిరంతర ప్రక్రియ అని, సికింద్రాబాద్ నియోజకవర్గంలో గత పదేళ్ళ కాలంలో అన్నీ మౌలిక సదుపాయాలు కల్పించామని శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ తెలిపారు. శుక్రవారం మెట్టుగూడ డివిజన్ పరిధిలో రూ.1.30 కోట్ల ఖర్చుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పద్మారావు గౌడ్ ప్రారంభించారు. మెట్టుగూడ, స్కై లాబ్ హొటల్ వద్ద రూ.12.70 లక్షలు,విజయపురి, బతుకమ్మ కుంట ప్రాంతాల్లో రూ.70 లక్షల ఖర్చుతో సి. సి. రోడ్డు నిర్మాణం పనులు, విజయ పురి కాలనీ లో రూ.12.80 లక్షల ఖర్చుతో ఓపెన్ జిమ్, మెట్టుగూడ కూడలిలో రూ.7 లక్షల ఖర్చుతో కూడలి సుందరీకరణ పనులను పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా ప్రారంభించారు. విజయపురి కాలనీ, మెట్టుగూడ ప్రాంతాల్లో స్థానికులు పలు సమస్యల పై చేసిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులకు పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి వ్యవహరిస్తున్నామని తెలిపారు. పాలకులు ప్రజలకు అందుబాటులో నిలుస్తూ వారి సమస్యల పట్ల సానుకూలంగా వ్యవహరించాల్సి ఉందని తెలిపారు. సికింద్రాబాద్ ప్రజల ఆదరణ తమ పట్ల ఎన్నటికీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ రాసురి సునీత, వివిధ విభాగాల అధికారులు రంజీత్, సరిత, సదజ, చంద్రశేఖర్, యువ నేతలు తీగుళ్ళ కిశోర్ కుమార్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, అధికారులు, స్థానిక ప్రముఖులు, సమన్వయకర్త రాజ సుందర్ పాల్గొన్నారు.







# నేటి సమాజంలోని జర్నలిజంలో పరిశోధనాత్మక కథనాలు కనుమరుగవుతున్నాయి

## టైమ్స్ ఆఫ్ ఇండియా లీగల్ ఎడిటర్ ఎం. సాగర్ కుమార్ ఉద్యోగ విరమణ సభ

## ముఖ్య అతిథి హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, సెప్టెంబర్12 (వాయిస్ టుడే) : సమాజంలో జర్నలిజం వృత్తిలో ఒడిదొడుకులను ఎదుర్కొంటూ నిబద్ధత పని చేసిన జర్నలిస్టు సాగర్ కుమార్ జీవితం ఆదర్శణీయమని పలువురు వక్తలు అన్నారు. మిరియాల వెంకటరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో టైమ్స్ ఆఫ్ ఇండియా లీగల్ ఎడిటర్ ఎం. సాగర్ కుమార్ ఉద్యోగ విరమణ సభ శుక్రవారం రాత్రి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వ హించారు. ముఖ్య అతిథిగా హాజరైన హైడ్రా కమిషనర్ రంగ నాథ్ మాట్లాడుతూ జర్నలిస్టు సాగర్ తెలుగు జర్నలిస్టుగా తన ప్రస్తానాన్ని ప్రారంభించి, ఇంగ్లీషులోకి వెళ్లి ప్రముఖ పత్రికలో లీగల్ ఎడిటర్ గా ఎదగడం గొప్ప విషయమన్నారు. గతంలో ఉన్న విలువలు నేటి జర్నలిజంలో అరుదుగా కనిపిస్తోందని, ముఖ్యంగా ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం కూడా తగ్గి పోయిందన్నారు. సమాజంలోని అంశాలపై అవగాహన




ఉండడంతో తమ రాతల ద్వారా సమాజ మార్పునకు సాగర్ కృషి చేశారన్నారు. దేశాన్ని కుదిపేసిన ఏలేరు లాంటి కుంభకోణాన్ని వెలుగులోకి తీసుకువచ్చిన ఘనత సాగర్ కు దక్కుతుందని, పరిశోధనాత్మక జర్నలిజంలో దృఢమైన వ్యక్తిత్వం ఉండడం చేతనే ఆయన ఈ స్థాయికి ఎదిగారన్నారు. ఉద్యోగ విరమణ చేసినా జర్నలిస్టుగా సాగర్ తన రెండో ఇన్నింగ్స్ ను ప్రారంభి ప్రజలకు మేలు చేయాలని కోరారు. అనంతరం అతిథులు సాగర్ కుమార్, అనురాధ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మాజీ కమిషనర్ విజయ్ బాబు, మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్, బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేంద్ర, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్. వేణుగోపాల నాయుడు. సీనియర్ జర్నలిస్టులు అమరయ్య, రామ్మోహన్ నాయుడు, చందు జనార్ధన్, వాయిస్ టుడే ఎండీ కొత్త లక్ష్మణ్ పటేల్, అరవ రామకృష్ణ,పుటం పురుషోత్తం రావు, రమణరావు, సమ్మెట నాగమల్లేశ్వర్ రావు, దుర్గం రవీందర్, కొండ బాబు, తులాయిల శ్రీనివాస్,బోడపాటి శ్రీనివాస్ రావు ,కొత్త విజయ్ భాస్కర్ ఫౌండేషన్ ప్రతినిధులు కటారి అప్పారావు, ఏవీ రత్నం, సాగర్ కుమారుడు, కుమార్తె ఆధిత్య, మానస, సీనియర్ న్యూస్ ఎడిటర్ ఎర్ర యోగేశ్వర్రావు,జర్నలిస్ట్ దాదె వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



కంటోన్మెంట్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి వార్డు- 7 లాల్ బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వారికి కావలసిన మౌలిక వసతులను , పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే పాఠశాల ప్రాంగణం మొత్తం విద్యార్థినులతో కలిసి కలియతిరిగి అనంతరం 10వ తరగతి, లైబ్రరీ గదులకు వెళ్లి విద్యార్థినులతో కలివిడిగా మాట్లాడి వారు చెప్పిన విషయాలన్నీ కూలకశంగా విన్నారు. పాఠశాలలో సోషల్ ల్యాబ్ ఏర్పాటు, కంప్యూటర్ ల్యాబ్ పరికరాలు, నైపుణ్యాలు పెంచుకోవడానికి మంచి పుస్తకాలు , క్రీడలకు సంబంధించిన క్రీడా సామాగ్రి, వాలీబాల్ కోర్టు,మధ్యాహ్న భోజనం చేయడానికి షెడ్డు తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేయాలనేదే నా ధ్యేయమని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య మీద మక్కువతో విద్యాశాఖను కూడా వారే చూస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడానికి ఎన్ని నిధులైనా ఇవ్వడానికి గౌరవ ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని, నేను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఈ స్థాయికి వచ్చానని చెప్పారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఎస్సే రైటింగ్ మరియు వివిధ విభాగాలలో పోటీలను ఏర్పాటు చేద్దాం అనుకుంటున్నానని దానికి ఉపాధ్యాయులు సహకరించి ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని అత్యధిక నిధులు కేటాయిస్తుందని, పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతుల కల్పన కోసం ఎన్ని నిధులైనా తీసుకువస్తానని కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదామని దానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగినేని సరిత మురళి, ముదిరాజ్ పాల్గొన్నారు




# సచివాలయ ఉద్యోగుల సామాజిక సేవ

## ముగ్గుబస్తీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): సామాజిక బాధ్యతను గుర్తించి తెలంగాణ సచివాలయం ఉద్యోగుల అందరి సహకారంతో సేకరించిన నిధులతో, శుక్రవారం ముగ్గుబస్తీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన విద్యాసామగ్రి ని పంపిణీ చేశారు. విద్యార్థులకు చదువుకు అవసరమైన వస్తువులు స్కూల్ బ్యాగ్‌లు, షూజు,సాక్స్‌లు,లంచ్ బాక్స్‌లు,వాటర్ బాటిళ్లు, ప్లాస్టిక్ చైర్లు, అల్మారాలు, పుస్తకాలు ఇతర స్టేషనరీ సామగ్రి నీ అందించారు. ఈ సామగ్రిని చూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉద్యోగుల సేవలపై వారికి ఉన్న విశ్వాసాన్ని, ఉత్సాహాన్ని తెలియజేసింది. చిన్నారుల చదువుకు తోడ్పడటం ద్వారా వారి భవిష్యత్తుకు ఒక మంచి పునాది వేసినట్లు గా ఉద్యోగులు భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సచివాలయ ఉద్యోగి దీటి శ్రీకాంత్, ఏఎస్వో, మాట్లాడుతూ..

“ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు అవసరమైన విద్యాసామగ్రిని అందించి, వారి విద్యాభివృద్ధికి తోడ్పడటమే మన బాధ్యత అని, చిన్న సహకారం కూడా వారి భవిష్యత్తును ప్రకాశవంతంగా మార్చగలదనీ చెప్పారు. ఉద్యోగుల సామాజిక సేవను విద్యాభివృద్ధితో కలిపి, సమాజానికి మంచి మార్పును అందించేందుకు ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు సామాజిక బాధ్యతను ప్రదర్శించడంతో పాటు, విద్యార్థుల అభివృద్ధికి అంకితభావంతో పని చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ముందడుగు వేస్తామని తెలిపారు.



# శ్మశాన వాటిక పునరుద్ధరణ కోసం కృషి

## కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ....

సికింద్రాబాద్ సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజలు గౌరవంగా చివరి కర్మలు నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం బాధ్యత అని సీతాఫల్మండి కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ అన్నారు. ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు శుక్రవారం కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ సీతాఫల్మండి డివిజన్ లో శ్మశాన వాటిక ను స్వయంగా సందర్శించారు. ఆధునాతన సౌకర్యాలతో ఈ గ్రేవీ యార్డ్‌ను ఒక మోడల్‌గా తీర్చిదిద్దుతాం అని ఆమె తెలిపారు. ప్రస్తుత పరిస్థితులను సమీక్షించి, అవసరమైన సదుపాయాలపై సంబంధిత అధికారులకు వివరణాత్మక సూచనలు అందించారు, శ్మశాన వాటిక పునరుద్ధరణ అభివృద్ధికి సంబంధించి కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ కి అధికారులు వ్యూ మ్యాప్ ద్వారా అధునాతనంగా ఎలా చేస్తే బాగుంటది అనే విషయాన్ని తెలిపారు, వెంటనే ప్రణాళికలు సిద్ధం చేసి అంచనా వ్యయం సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. దాదాపు రెండు కోట్లు వ్యయం కావచ్చు అని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి ఏ ఈ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.



# అమెరికా బిడ్డల ఆదరణ మరువలేను: వద్దిరాజు

## - మున్నూరు కాపుల ఘన సన్మానం



ఖమ్మం, సెప్టెంబర్, 12: ఇటీవల అమెరికా పర్యటనను దిగ్విజయంగా ముగించుకుని తొలిసారిగా ఖమ్మం విచ్చేసిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం నగర మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించుకున్నారు. స్థానిక బురహాన్ పురంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మున్నూరుకాపు ప్రముఖులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పలు రాజకీయ పార్టీలకు చెందిన మున్నూరు కాపు నాయకుల సమక్షంలో ఎంపీ రవిచంద్రను భారీ గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ..ఇటీవల తన అమెరికా పర్యటనలో అక్కడి మున్నూరుకాపు బిడ్డలు చూపిన ఆదరణ, ఆప్యాయత ఎన్నటికీ మరువలేనని అన్నారు. కొద్ది రోజుల తన పర్యటనలో అందర్నీ కలవలేకపోయినందుకు బాధపడుతున్నానని అన్నారు. అమెరికాలో స్థిరపడ్డ మున్నూరు కాపులంతా అక్కడ కమ్యూనిటీ అవసరాల కోసం భవనాలు నిర్మించాలని తాను చేసిన సూచనకు గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ తోపాటు అక్కడి కుల బంధువులు అందరూ ఆమోదించారని గుర్తు చేశారు. బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా మున్నూరు కాపులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన మున్నూరు కాపులు ఇతరులను గౌరవించడంలో ఎప్పుడు ముందుంటారని అన్నారు. బిసీ కులాల్లోని ఇతర సామాజిక వర్గాలను కలుపుకొని పోతూ మున్నూరు కాపు కులాన్ని కూడా బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ప్రముఖులు మేకల భిక్షమయ్య, పారా నాగేశ్వరరావు, జాబిశెట్టి శ్రీనివాసరావు, కనకం జనార్ధన్, కార్పొరేటర్లు తోట రామారావు, శీలంశెట్టి వీరభద్రం, తోట వీరభద్రం, మాటేటి రామారావు,

కాంగ్రెస్ నాయకులు పసుపులేటి వెంకట్ ,సిపిఐ నాయకులు మేకల శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు మేకల నాగేందర్, బీఆర్ఎస్ నాయకులు పిన్ని కోటేశ్వరరావు, యాసా రామారావు, గుళ్లపల్లి శేషగిరిరావు, ఎర్రా అప్పారావు, యూత్ నాయకులు తోట రమేష్, వివిధ నియోజకవర్గాల బాధ్యులు, మాధురి మధు, మారిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్నటువంటి 8,400కోట్ల స్కాలర్షిప్లను విడుదల చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎదుట ఏబీవీపీ ధర్నా

## - ఎల్.బి.నగర్ విభాగ్ కన్వీనర్ శ్యామ్ కిరణ్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉప్పల్ జిల్లా ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్నటువంటి 8,400కోట్ల స్కాలర్షిప్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రోజు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోఎల్.బి.నగర్ విభాగ్ కన్వీనర్ శ్యామ్ కిరణ్,ఉప్పల్ జిల్లా కన్వీనర్ బుర్ర అఖిల్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాను,జిల్లా ఖేల్ భారత్ కన్వీనర్ సాయిలోకేష్,ఉప్పల్ నగర కార్యదర్శి సంతోష్, ఘట్కేసర్ నగర కార్యదర్శి మనీష్, ఈసీఐఎల్ నగర కార్యదర్శి ధీరజ్, కీసర నగర కార్యదర్శి ప్రణయిని, సిద్దు, రాకేష్, యశ్వంత్,ఉపేందర్, శ్రీకార్తీక్ జిల్లా స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముందస్తు ఫీజులు పేరుతో విద్యార్థులను వేధించవద్దు...

## జార్జిరెడ్డి పి డి ఎస్ యు



సికింద్రాబాద్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): ముందస్తు ఫీజులు పేరుతో విద్యార్థులను వేధించవద్దనీ జార్జి రెడ్డి పిడిఎస్యు నేతలు కోరారు. ఈ మేరకు శుక్రవారం జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, ఓఎస్డి.టు.వి.సి ప్రొఫెసర్ జితేందర్ నాయక్, సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ లకు నేతలు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. సుమంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి లు మాట్లాడారు. తెలంగాణలో ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు విడుదల చేయని కారణంగా లక్షలాది విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లాంటి ప్రభుత్వ విశ్వవిద్యాలయంలో స్కాలర్షిప్ అర్హత కలిగిన విద్యార్థుల నుండి అన్యాయంగా ముందస్తు ఫీజులు వసూలుకి తెగపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెస్ రెన్యువల్, కోర్సు రెన్యువల్ పేరుతో విద్యార్థుల నుండి ముందస్తు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ లో పీ.జీ సెకండ్ ఇయర్ విద్యార్థుల హాస్టల్, మెస్, కాలేజీల రెన్యువల్ పేరుతో ఫీజుల వసూలు చేసే పద్ధతిని ఓయూ అడ్మినిస్ట్రేషన్ విరమించుకోవాలని, సీ.పీ.జెట్ ఆన్లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ గడువు పొడిగించాలని కోరారు. ఆస్తులు ఇవ్వలేను కానీ మంచి భవిష్యత్ ను అందించే విద్య ను ఉచితంగా అందిస్తానని ఓయూ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనకు విరుద్ధంగా ఉస్మానియా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ ఫీజులు వసూలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు అధిక సంఖ్యలో ఉండే ఉస్మానియా యూనివర్సిటీలో ముందస్తు ఫీజుల పేరుతో వేధింపులకు గురి చేయడం దారుణమని అన్నారు. మరోవైపు ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ నిజాం, సైఫాబాద్, సికింద్రాబాద్ కళాశాలలో డిగ్రీ కోర్సులు పూర్తి చేసుకొని ఉన్నత విద్యా కోసం వెళ్ళే విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయలేదు కాబట్టి విద్యార్థులే ఫీజులు చెల్లించాలనడం దారుణమని అన్నారు. సోమవారం సి.పి.జెట్ ఆన్లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ గడువు ముగుస్తున్న నేపద్యంలో గడువు తేదీని పొడిగించాలి డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారానికి ఉస్మానియా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ సానుకూల నిర్ణయం తీసుకోవాలని, ప్రభుత్వం తక్షణమే పెండింగ్ లో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థి పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి డి ఎస్ యు గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం. వెంకటేష్, ఓయు నాయకులు విజయ్ కుమార్, బాలకృష్ణ, రాజు, సుజాత,అనిత, సంధ్య, శ్రావణి, విజయ్, అభినవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఆస్బెస్టాస్ కాలనీ మధ్య గల పార్కును త్వరితగతిన ప్రారంభించాలి

## సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్పల్లి, సెప్టెంబర్ 12(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం 121 డివిజన్ కూకట్ పల్లి డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు, పీఏసీ చైర్మన్ అరికేపూడి గాంధీతో కలిసి121 డివిజన్ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాపిరెడ్డి నగర్ మరియు ఆస్బెస్టాస్ కాలనీ మధ్య గల పార్కును ఎమ్మెల్యే అరెకేపూడి గాంధీని మరియు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణను త్వరిత గతిన ప్రారంభం చేయగలరని, లేని పక్షంలో అక్కడ రోజు రోజుకు అసాంఘిక శక్తులు మితిమీరిపోతున్నారని కోరారు. అదే విధంగా ఆ పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యం మరింత మెరుగు పరిచే విధంగా సహాయ సహకారాలు అందించగలరని కోరారు. దానికి స్పందించిన ఇరువురు ప్రతినిధులు వెంటనే అధికారి ఈఈ గోవర్ధన్ ను వారం పది రోజుల్లో పార్కును ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని మరియు ఓపెన్ జిమ్ కు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసేలా ఏర్పాటు చేయాలని అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు సదరు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రాథమిక పాఠశాలల సిబ్బందికి వేతనాన్ని అందించిన శ్రీరంగం ఫౌండేషన్

కూకట్పల్లి, సెప్టెంబర్ 12(వాయిస్ టుడే): కూకట్పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్బీ కాలనీ రోడ్ నం. 2 మరియు వివేకానగర్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మీనాకుమారి, సృజనల అభ్యర్థన మేరకు ఉపాధ్యాయులకు వేతనం ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగంకు అభ్యర్థించగా అందుకు శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025%-%2026 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల వేతనాన్నిఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు నెల వేతనాన్ని రూ.12 వేల రూపాయలు చొప్పున ముగ్గురు ఉపాధ్యాయులకు చెక్కుల రూపంలో మాదాపూర్ లోని కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టీ న్యూస్ ప్రతినిధిపై కేసును ఖండించిన వద్దిరాజు



ఖమ్మం, సెప్టెంబర్, 12: ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో రిపోర్టర్ సాంబశివరావు పై పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేయడాన్ని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఖండించారు. జిల్లాలో యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. యూరియా అందించలేని సర్కారు రైతులు, రైతు సంఘాల నాయకులు, జర్నలిస్టులపై కేసులు నమోదు చేస్తూ నిర్బంధాలు ప్రయోగించడంపై ఆయన తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలా ప్రశ్నించే వారిని కేసులు నిర్బంధాల పేరుతో భయపెట్టాలనుకోవడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. సాంబశివరావు పై పెట్టిన కేసును తక్షణం ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# ఛలో గాంధీ భవన్కి పిలుపునిచ్చిన మున్నరుకాపు నేతలు

హైదరాబాద్ : ఛలో గాంధీ భవన్ కి పిలుపునిచ్చిన మున్నరుకాపు నేతలు, గాంధీ భవన్ ముట్టడికి ప్రయత్నించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మున్నూరు కాపు నేతకే కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. మున్నూరుకాపు నేతకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని డిమాండ్ చేసారు. రెండు వేల కోట్లతో మున్నూరుకాపు కార్పొరేషన్ విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేసారు. అందోలనకారులను పోలీసులు అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనవల ప్రవీణ్ కుమార్ పటేల్లి మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ పటేల్ మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్, మున్నూరు కాపు యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాద క్రాంతి పటేల్, మున్నూరు కాపు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామల లవ కుమార్ పటేల్, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంత శివకుమార్ పటేల్ మున్నూరు కాపు సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఎర్రం సంజీవ్ పటేల్ మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శి డోంగ్లి శ్రీనివాస్ పటేల్ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇమ్మిడిశెట్టి మోహన్ పటేల్ మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శి ఆశనేని తిరుపతి పటేల్ మున్నూరు కాపు యువత నల్గొండ జిల్లా అధ్యక్షులు సంకూరి వెంకట్ నారాయణ పటేల్ తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం నుండి అనిశెట్టిపల్లి రోడ్డు వరకు రెండు కిలోమీటర్ల రోడ్డు, ముర్రేడు వాగు పై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ఏడు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన సందర్భంగా శుక్రవారం హేమచంద్రపురం లో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు చిత్రపటానికి సిపిఐ, కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, పిఏసిఎస్ ఉపాధ్యక్షుడు కూచిపూడి జగన్నాథరావు, మాజీ ఎంపీటీసీ కళ్లెం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బండ వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ వజ్జా ఎర్రయ్య, కళ్లెం పూర్ణచంద్రరావు, యల్లావుల ఉపేందర్, బైకానీ కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## ఈరోజు జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 12: సెప్టెంబర్ 13న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ కోరారు. ఈ సందర్భంగా జే హెచ్ 9 న్యూస్ ప్రతినిధితో న్యాయమూర్తి రాజేందర్ మాట్లాడుతూ కక్షిదారులు తమ వివాదాలను సామరస్యంగ, త్వరగ పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాజీకి వచ్చే సివిల్, క్రిమినల్, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించుకోవచ్చని, సమయము డబ్బు ఆదా అవుతుందని తెలిపారు.



## నాగార్జునసాగర్ డ్యాం ఎనిమిది గేట్ల ద్వారా నీటి విడుదల

నాగార్జున సాగర్ సెప్టెంబర్ 12 వాయిస్ టుడే ప్రతినిధి: నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద నీరు కొనసాగుతుంది,శుక్రవారం సాయంత్రానికి ప్రాజెక్ట్ అధికారులు 8 క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర తెరిచి,నీటిని దిగకు విడుదల చేస్తున్నారు,ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 117,240,క్యూసెక్కుల వరద నీరు కొనసాగుతుంది,ప్రాజెక్టు ఎనిమిది క్రస్ట్ గేట్ల ద్వారా 64,720,క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు,జూలై 27 న ప్రాజెక్టు గేట్లను ప్రారంభించారు,ఆగస్టు 7న రెండవసారి విడుదల చేశారు,మూడోసారి సెప్టెంబర్ 6 న నీటిని విడుదల చేశారు, సెప్టెంబర్ 12న మరోసారి ప్రాజెక్టు 8 గేట్లను తెరవడంతో ప్రాజెక్టుకు జలకల సంతరించుకుంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590అడుగులు కాగా ప్రస్తుతం 589.90 అడుగులుగా ఉంది ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నిటి సామర్థ్యం 312.0450 కాగా ప్రస్తుతం నీటి సామర్థ్యం 311.7462 ఉంది.ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,495,క్యూసెక్కులు,కుడి కాలువ ద్వారా,10,000,క్యూసెక్కులు ఎడమ కాలువ ద్వారా 6,325, క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీ ద్వారా2,400క్యూసెక్కులు, వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు గా కొనసాగుతుంది.ప్రాజెక్టు నుంచి దిగువకు 117,240 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది.ఈ నేపథ్యంలో ప్రాజెక్టుకు నాలుగవసారి జలకల సంభవించుకుంది తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాల నేపథ్యంలో,ప్రాజెక్టుకు మరింత వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని ప్రాజెక్ట్ అధికారులు వెల్లడించారు.



## ఎన్‌సిసి శిక్షణతో దేశభక్తి, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలవాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే) సెప్టెంబర్ 12: ఎన్ సి సి శిక్షణతో దేశభక్తి, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మణుగూరు మిట్ట గూడెం లోని తెలంగాణ గిరిజన గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్ సి సి క్యాంపు ను జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంప్‌లో శిక్షణ పొందుతున్న ఎన్‌సిసి క్యాడెట్లతో మాట్లాడుతూ, దేశభక్తి, క్రమశిక్షణ, నిబద్ధత వంటి విలువలను జీవితంలో అలవర్చుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఎన్‌సిసి శిక్షణ ద్వారా క్యాడెట్లు సమాజానికి ఆదర్శప్రాయులుగా ఎదిగి, దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుత కాలంలో విద్యతో పాటు జిజ్ఞాస, విమర్శనాత్మక ఆలోచన, సహకారం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు ప్రతి విద్యార్థిలో పెంపొందితేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలబడగలరని తెలిపారు. ఎన్‌సిసి ద్వారా లభించే అవకాశాలను ప్రతి క్యాడెట్ వినియోగించుకోవాలని , ఈ శిక్షణ ద్వారా సివిల్ సర్వీసులు, రక్షణ రంగం, ఇతర పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి దోహదం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.కె. భద్ర, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ నవీన్ యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ రవి బండారుపల్లి, తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంపిఓలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలో 'స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం అమలు

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేది వరకు జిల్లాలో 'స్వస్త్ నారీ,సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని అమలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదేశించారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన సమావేశం లో డాక్టర్స్,జిల్లా గ్రామీణ అభివృద్ధి, జిల్లా పంచాయతీ, విద్యా, శిశు, సంక్షేమ, మున్సిపాలిటీ, సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం 17.9.2025 నుండ ి2.10.2025 వరకు అన్ని ఆరోగ్యకేంద్రాలలో మహిళల కొరకు మెడికల్ క్యాంప్‌లో స్పెషలిస్ట్ డాక్టర్స్ తో నిర్వ హించడం జరుగుతుందని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందని మహిళా ఆరోగ్యం పట్ల పక్షం రోజులు గ్రామస్థాయి నుంచి మున్సిపాలిటీ వరకు అన్ని చోట్ల ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని వారికి సంబంధించిన అన్ని రకాల పరీక్షలను ప్రత్యేక స్పెషలిస్ట్ వైద్యులచేత నిర్వహించాలని మాత శిశు రోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ప్రాథమిక దశలో క్యాన్సర్ సంబంధిత వ్యాధులను పరీక్షచాలని, స్కూల్ హాస్టల్ పిల్లలకు వ్యక్తిగత ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ బ్లడ్ డొనేషన్ పై స్కూల్ పిల్లలకు అవగాహన కల్పించాలని రక్త నిధుల కేంద్రాల్లో అన్ని గ్రూపుల రక్తం నిలువలు ఉండాలని ప్రత్యేకంగా సికిల్ సెల్ అనే మీనియా పై గర్భిణీ స్త్రీలకు 12వ వారంలో పరీక్ష నిర్వహించాలని ఆంటినేటల్ కేర్ ఇమ్యూన్నైషన్ పై ప్రత్యేక శ్రద్ధ కనబడుచాలని ఆడపిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత అనీమియా మీనిస్ట్రల్ సైకిల్ పై అవగాహన కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ఉద్యోగలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ అడిషనల్ డైరెక్టర్ కళ్యాణి జెడ్పి సీఈవో శోభారాణి డిఆర్డిఓ నాగిరెడ్డి, డిప్యూటీ డి ఎం ఎల్ హెచ్ యశోద,డిఈఓ సత్య నారాయణ,శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ డిసిహెచ్ఎస్ చిన్ననాయక్,జిల్లా ప్రోగ్రామ్ అధికారులు పిహెచ్‌సి వైద్యాధికారులు పాల్గొన్నారు.

## ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి రాంబాబు



హుజూర్ నగర్ సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలో ఆల్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) మండల ప్రథమ మహాసభ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో నందిపాటి సైదులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి యం. రాంబాబు మాట్లాడుతూ, దేశంలోనూ రాష్ట్రంలోనూ ప్రజలకు నిత్యావసర సరుకులు చేయడంలో డ్రైవర్లు కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి భద్రత కల్పించకపో వడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లు, వర్కర్ల సంక్షేమం కోసం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ?10 లక్షలు, సహజ మరణానికి 5 లక్షలు, అంగవైకల్యం కలిగితే ?3 లక్షలు పరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆటో కార్మికుడికి 12,000 సహాయం అందించాలనీ, ప్రభుత్వం విచ్చలవిడిగా ఆటో డ్రైవర్లకు విధిస్తున్న చలానాలు ఆటో కార్మికులపై భారమవుతున్నందున తక్షణమే ఉపశమనం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, యల్క సోమయ్య గౌడ్, ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గండు ఉపేందర్ గౌడ్, అనిల్ కుమార్,తండు వినోద్, యం విజయ్, బాల సైదా, నాగరాజు, శివ, రాజు, అంజయ్య, సతీష్, లక్ష్మయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలు సాధిస్తాం

### సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన. హుస్సేన్

హుజూర్ నగర్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): సీపీఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తామని సీపీఎం మండల కార్యదర్శి పోసన బోయిన .హుస్సేన్ అన్నారు. ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా హుజూర్నగర్ మండలంలోని శుక్రవారం శ్రీనివాసపురం గ్రామంలో పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ ప్రపంచంలో కమ్యూనిజం వేగంగా విస్తరిస్తుందని భవిష్యత్ మొత్తం మనదేనని పేర్కొన్నారు. దేశంలో విపరీతంగా పెరిగిపోతున్న కుల, మత రాజకీయాలపై పోరాడాల్సిన అవసరముందన్నారు. ఏచూరి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యు లు తంగిళ్ళ వెంకటచంద్ర షేక్ .ఖాసిం షేక్. సైదా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తంగళ్ళ గోపరాజు శాఖ సభ్యులు వీరస్వామి శ్రీను వీరబాబు నూకల. అంజయ్య భూక్య సైదమ్మ భూక్యా .నంద సాదినేని అన్నపూర్ణ ఉదగిరి. వీరయ్య సాదినేని. అన్నపూర్ణ ఉదయగిరి. శైలజ వెంకటమ్మ. పుష్ప. భాగ్యలక్ష్మి. నాగరాజు. సంజయ్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా దాచి ఉంచిన యూరియా బస్తాలను సీజ్ చేసిన ఏవో

### దళారులు అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీలు

హుస్నాబాద్ (వాయిస్ టుడే ప్రతినిధి) సెప్టెంబర్ 13 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలంలో నందారం గ్రామంలో యూరియా బస్తాలను అక్రమంగా తీసుకువచ్చి ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని సమాచారం మేరకు వ్యవసాయ అధికారి తస్లీమా సుల్తానా అందిన సమాచారం మేరకు నందరం గ్రామానికి చెందిన కరివేద సంజీవరెడ్డి లో సోదాలు చేయగా శుక్రవారం రోజున 9 యూరియా బస్తాలను దొరకడం జరిగింది ఆ బస్తాలు ఎక్కడినుండి వచ్చాయని అడగగా సరైన సమాధానం లేదు సరైన సమాధానం చెప్పకపోవడంతో బస్తాలను సీజ్ చేశారు గ్రామంలో యూరియా బస్తాలు తీసుకువచ్చి అధిక ధరలకు విక్రయిస్తున్న తెలుసుకున్న డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ స్వరూప రాణి గ్రామానికి వెళ్లి యూరియా బస్తాలు ఎక్కడి నుండి వచ్చాయి ఎలా వచ్చాయి అని వివరాలు సేకరించి పోలీస్ స్టేషన్లో కంప్లీట్ చేశారు అనంతరం మండలంలోని అన్ని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి ఎక్కడి నుండి వచ్చాయో నిర్ధారణ చేస్తామని వారిపై తదుపరి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# మా ఆదివాసీ నాయకులు, ప్రజా ప్రతినిధుల జోలికి వస్తే చూస్తూ ఊరుకోం..

### మా నాయకులని బెరించటం మానుకోవాలి.

### లేక పోతే ఉద్యమాన్ని ఉదృతం చేస్తాం.

### ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో సంవేశంలో నాయకుల హేచ్చరిక.



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 12: పోడియం బాలాజు (ఆధార్ సోసైటీ రాష్ట్ర కార్యదర్శి), సనప కోటేశ్వర రావు (తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు) మాట్లాడుతూ.. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలొ కొత్తగూడెం క్లబ్ నందు అన్ని ఆదివాసీ అన్ని సంఘాల అధ్యర్యంలో ఈ కార్యక్రమ%శీ% నిర్వహించడం జరిగింది. దీనిలో ముఖ్యంగా తెల్లం వెంకట్రావు సోయం బాపూరావు పై అనుచిత వాక్యాలు చేస్తున్న లంబాడా నాయకులు మీరు ఏది ఐన ఉంటే సుప్రీమ్ కోర్టులో చూసుకోవాలని మా నాయకులను భయపెట్టడం మాను కోవాలని సూచించారు . అలాగే లంబాడా తొలగింపు విషయంలొ ఆదివాసీలు ప్రతి గుడా న్ని చైతన్య పరుస్తూ దొర, పటేల్, ఆధ్వర్యంలో జోడెన్ ఘాట్ యుద్ధ క్షత్రలుగా మార్చటానికి అన్ని ఆదివాసీ సంఘాలు ఐక్య%శీ%గా కార్యక్రమలు చేపట్టుటకు జేఏసీ ఏర్పాటకు తీర్మానం చేయటం జరిగింది. అదే విదంగా అన్ని మండల కేంద్రాలలో స్థానిక ప్రభుత్వ అధికారులకు లంబాడిల తొలగింపు అంశాలపై వినతి పత్రాలను ఇవ్వాలి అని తీర్మానం చేయటం జరిగింది. త్వరలో జిల్లా కేంద్రం లో భారీ భారీ ర్యాలీ నిర్వహిస్తున్నన్నట్లు తెలియజేసారు. ఆదివాసీ ఆర్టికల్ 342 ప్రకారం లంబాడీలు ఎస్టిజాబితాలో కలపలేదు అని వారు ఆదివాసీ రిజర్వేషన్లు చోరీ చేస్తున్నారని , ఆదివాసీలకు అందాల్సిన ఉద్యోగాలు కేవలం లంబాడీలు దోచుక పోతున్నారని వారికి ఎస్టిహెూదా వర్తించదని అన్నారు. సోయం బాబూరావు , తెల్లం వెంకట్రావ్ కు ఆదివాసీ అన్ని సంఘాలు అండగా ఉంటాయని ఈసందర్భంగా అన్నారు.

ఈ కార్యక్రమంలో దరబోయిన రమేష్,(తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి),ఈసల సురేష్ ( ఏ ఎస్ పి) రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, బుగ్గ రామనాథం( ఏ ఈ డబ్ల్యూ సి ఏ రాష్ట్ర కార్యదర్శి)తెల్లం నరసింహారావు, వాసం శ్రీకాంత్, కల్తీ రాంప్రసాద్, ముక్తి రాజు రాష్ట్ర (తుడుందెబ్బ కన్వీనర్,) సెటిపల్లి శ్రీను( ఆదివాసీ సేన) , గణిబోయిన శ్రీను , జెజ్జెర లింగేశ్వర రావు ( ఏ ఈ డబ్ల్యూ సి ఏజిల్లా కార్యదర్శి), పునేం శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ,కోడెం వెంకటేశ్వర్లు (తుడుందెబ్బ కన్వీనర్,) పూసం సుధీర్, పాయం లక్ష్మి నరస్సు, సిద్దబోన నరసింహ రావు,కోరెం కృష్ణ, వట్టం కార్తీక్ , ఊకె రామకృష్ణ కృష్ణ ,( తుడుందెబ్బ ప్రధాన కార్యదర్శి)కోరం కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు కాలువలు పూర్తిచేస్తాం

## మహాసముద్రం గండి వద్ద టూరిజం ప్రాజెక్టు వస్తుంది

## సమస్యలకోసం ఎవరైనా నేరుగా కలువొచ్చు

## నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశాం



వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 13 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అక్కన్నపేట మండలాల్లో బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ లోని స్థానిక ఎల్లమ్మ దేవాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తోటపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నూతన గృహప్రవేశం సందర్భంగా పూజా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి మొక్కలు నాటారు. ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులతో మంత్రి మాట్లాడి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అక్కన్నపేట మండలం వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువులో గంగమ్మకి పూలు చల్లి మంత్రి పూజలు చేశారు.హుస్నాబాద్ లో బార్ అసోసియేషన్ వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరైనారు.మంత్రి పొన్నం ప్రభాకర్ ని బార్ అసోసియేషన్ ప్రతినిధులు సత్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బార్ అసోసియేషన్ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ హుస్నాబాద్ లోఐదు ఎకరాల స్థలం ఎక్కడుందో ఆర్డీవోతో కలిసి గుర్తించాలన్నారు.మహా సముద్రం గండి దగ్గర నాగారం రోడ్డులో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీకి 30 ఎకరాలు కేటాయించామని మీరు కోర్టుకు స్థల సేకరణ చేయాలన్నారు.లా డిపార్ట్మెంట్ నుండి నాలుగు కోర్టులకు సంబంధించి ప్రతిపాదనలు పోయాయని,స్థల సేకరణ పూర్తయిన తర్వాత భవనాలు కట్టించే బాధ్యత నాదన్నారు.

రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి మీ బృందం స్థలాన్ని గుర్తించి కోర్టు భవనాలకు ఇచ్చేలా ప్రక్రియ ప్రారంభం అవుతుందని,నేను అడ్వకేట్ జనరల్ రిఫరెన్స్ తో మాట్లాడి సబ్ కోర్టు తీసుకోస్తాఅన్నారు. పాజిటివ్ పలితాలు ఉండేలా నా ప్రయత్నాలు విజయం దిశగా కొనసాగిస్తానని,వృత్తిలో అందరూ రాణించాలని,ఈ ప్రాంత ప్రజలకు న్యాయపరమైన సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు.

పేదలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి న్యాయ వ్యవస్థ అండగా ఉండాలని,ఇది గ్రామీణ ప్రాంతలకు సంబంధించిన ప్రాంతం..ఇక్కడ అభివృద్ధి కలవాలంటే గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయాలన్నారు. కాలువల భూసేకరణ జరుగుతుందని,కోర్టుకు వెళ్లేవారికి మీరు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు.

గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తయితే లక్షల మందికి న్యాయం జరుగుతుందని,ప్రాజెక్ట్ పూర్తి చేసే బాధ్యత నాదన్నారు.భూమి కోల్పోతున్న రైతులకు ఆర్థికంగా ఇబ్బందులు లేకుండా రైతులకు ప్రభుత్వం తరుపున అండగా ఉంటామని,బార్ అసోసియేషన్ న్యాయవాదుల సమస్యలు పూర్తి చేస్తామన్నారు.మహా సముద్రం గండి వద్ద టూరిజం ప్రాజెక్ట్ వస్తుంది, శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ ఇక్కడికి వచ్చిందన్నారు.ఎల్లమ్మ చెరువు అభివృధి చేస్తున్నామని,భీమదేవర పల్లి లో నవోదయ స్కూల్ వస్తదన్నారు.బాసర ట్రిపుల్ ఐటీ బ్రాంచ్ హుస్నాబాద్ వస్తుందని,ఈ సంవత్సరం మహబూబ్ నగర్ కి పోయిందన్నారు.50 సీట్ల పీజీ మెడికల్ కాలేజీ ఇక్కడికి తీసుకొస్తున్నామని ఇక్కడ వైద్య పరంగా మరింత అభివృధి చేస్తున్నామన్నారు.

### సమస్యల కోసం నన్ను ఎవరైనా కలవవచ్చు

గత పది సంవత్సరాలుగా 1140 డబుల్ బెడ్ రూం సంక్షన్ కాగా 230 డబుల్ బెడ్రూం లు మాత్రమే ఇచ్చారని,మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ఒక్క సంవత్సరమే 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు.మహిళలకు ఆర్టీసిలో ఉచితంగా ప్రయాణం అందిస్తున్నాం..200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని,సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని, పబ్లిక్తో ఇంటరాక్ట్ అయ్యే సమయంలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలన్నారు.గౌరవెల్లి నిర్మాణానికి మీ సహకారం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కే. హైమావతి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిసిటీ శివయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, కాంగ్రెస్ నాయకులు జంగపల్లి ఐలయ్య, అక్కు శ్రీనివాస్, ఎండి హసన్, చిత్తారి రవీందర్ బూరుగు క్రిష్ణస్వామి, మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ వల్లపు రాజు భూక్య సరోజన అధికారులు నాయకులు పాల్గొన్నారు.







## శంకర్‌పల్లి రేవతి హై స్కూల్‌లో ఘనంగా హిందీ దివస్

చేవెళ్ల, సెప్టెంబర్ 12(వాయిస్ టుడే)శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ లో హిందీ దివస్ ను ఘనంగా జరుపుకున్నారు. హిందీ భాషను సెప్టెంబర్ 14వ తేదిన మన దేశ రాజ్యాంగం 1949 సెప్టెంబర్ 14వ రోజున హిందీ అధికార భాషగా గుర్తించిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రార్థనా గేయాలను హిందీలో ఆలపించారు. హిందీ టీచర్లు విద్యార్థులకు హిందీలో సందేశాలు ఇచ్చారు. విద్యార్థులకు పద్య పఠనాలు, కథలు చెప్పడం, నాటకాలు ప్రదర్శించడం, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు హిందీలో ప్రతిభ పోటీలు నిర్వహించి కరస్పాండెంట్ శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ పావని, ప్రిన్సిపాల్ విజయ్ శేఖర్, ఇన్చార్జి అర్చన పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి ఘన నివాళి

## నివాళులర్పించిన పల్లె వెంకట్ రెడ్డి



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఏచూరి చిత్రపటానికి పట్టణ కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ఏచూరి విద్యార్థి దశ నుంచే ఉద్యమాలకు నాయకత్వం వహించారని గుర్తుచేశారు. ఢిల్లీ జేఎన్‌యూలో ఎమర్జెన్సీ కాలంలో ఇందిరాగాంధీ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులను సమీకరించి, నిరసనలు చేపట్టారని తెలిపారు. ఎమర్జెన్సీ కాలంలో యూనివర్సిటీలో జరిగిన దాడులపైన ఆనాటి యూనివర్సిటీ ఛాన్సలర్ అయినా ఇందిరాగాంధీ తో రాజీనామా కోరుతూ ఆందోళన చేసిన ధైర్యశీలి అని .సోవియట్ యూనియన్ పతనం తర్వాత 1992లో పార్టీ మహాసభలో సోషలిజంపై సమగ్ర రిపోర్టు సమర్పించి, శాస్త్రీయ విశ్లేషణతో మార్గనిర్దేశం చేశారని అన్నారు. "ప్రపంచంలో అనేక దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు క్షీణించినా, భారతదేశంలో మాత్రం సీపీఐ(ఎం) బలంగా నిలబడగలిగింది' అని అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అన్ని పార్టీలు సోషలిజం గురించి మాట్లాడుతున్నాయని, కానీ కమ్యూనిస్టులు మాత్రమే శాస్త్రీయ సోషలిజం కావాలని కోరుతున్నాయని అన్నారు. సోషలిజం ముందుకు తీసుకెళ్లడానికి సీతారాం ఏచూరి బాగా కృషి చేశారని, దాని ఫలితంగానే గత ఎన్నికల్లో బీజేపీ మతోన్మాదుల బలం తగ్గిందన్నారు.సీతారాం ఏచూరి కృషి వల్ల దేశంలో 28 పార్టీలు ఒకే వేదికపైకి వచ్చాయని ఆయన తెలిపారు. బీజేపీ మతోన్మాద శక్తుల అసలు లక్ష్యం హిందుత్వ రాజ్యమేనని అన్నారు.మనుధర్మ శాస్త్రాన్నే రాజ్యాంగంగా మలచాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగంలో సోషలిజం, ప్రజాస్వామ్యం పదాలను తొలగించాలన్న బీజేపీ నేతల ప్రకటనలను తిప్పికొట్టాలన్నారు. ప్రస్తుతం రాజ్యాంగ సంస్థలు అయిన ఈడీ, సీఈడీ, సీబీఐ, ఈసీ స్వతంత్రత కోల్పోయేలా మోడీ ప్రభుత్వం చేసిందన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ఆధిపత్యం కారణంగానే కమ్యూనిస్టు పార్టీల బలం తగ్గిందని, ప్రజా సమస్యలపై మమేకమై పనిచేస్తే భవిష్యత్తు కాలం కమ్యూనిస్టులదేనని నమ్మకం వ్యక్తం చేశారు. "సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి" అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి మాలోత్ బాలునాయక్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు శీలం శ్రీను,చిన్నం వీరమల్లు,ఎలుక సోమయ్య గౌడ్,సీనియర్ నాయకులు పాశం వెంకటనారాయణ, రేపాకుల వెంకన్న,పట్టణ సభ్యులు రేపాకుల వీరస్వామి,పాశం వీరబాబు,,మీసాల వీరబాబు,,బానోతు వెంకటేశ్వర్ నాయక్ పంగా వెంకటి,దుగ్గి వేణు,శీలం సావిత్రి,తురక మట్టమ్మ,గోనెల వెంకటమ్మ, ముసిని షం భయ్య,రామాల అనిల్,దుగ్గిసాయి,పంగా కృష్ణ,వినోద్,తురక విజయ్, చింతకాయల సీతయ్య, తాటికొండ కిషోర్ కుమార్, చింతకాయల పర్వతాలు, కస్తాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పిడుగు పాటుకు పాడి ఆవు మృతి

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 13 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామం కుందేళ్ల రజితసంపత్ అనే రైతు గురువారం మధ్యాహ్నం భావి వద్ద మేత కోసం ఆవును కట్టేసి యూరియా కోసం హుస్నాబాద్ వచ్చి యూరియా బస్తాల కోసం లైన్ లో ఉండి రాత్రి ఎనిమిది గంటలకు బస్తాలు తీసుకోని ఇంట్లో వేసి అదే వర్షంలో రాత్రి పది గంటల ప్రాంతంలో భావి వద్దకు వచ్చేసరికి పాలుంచే ఆవు గురువారం సాయంత్రం నుండి ఏడతెరిపి లేకుండా ఉరుములు మెరుపులతో కురసిన వర్షానికి వ్యవసాయ భావి వద్ద కట్టేసిన పాడి ఆవు చనిపోయి ప్రక్కన వొర్రే ఉండడం వల్ల వర్షానికి వరద ఉధృతంగా రావడంతో ఆవు వరదలో పడిపోయి చనిపోయిందన్నారు. రోజు 5 లీటర్లు పాలు ఇచ్చేదని, 2 నెలల క్రితం చిట్టి ఎత్తుకొని రూ: 80,000/- తో కొన్నామని ఆవు చనిపోవడంతో వారి జీవనోపాధి పోయిందని ఏడుస్తూ వాపోయారు. గ్రామస్తులు మాట్లాడుతూ పకృతి వైపారీత్యా కారణంతో చనిపోవడం వల్ల ప్రభుత్వ పరంగా ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## ఇటిక్యాల ఉన్నత పాఠశాల నుండి కరాటే కుంగ్ఫూ రాష్ట్ర స్థాయి గోల్డ్ మెడలిస్ట్ ఉట్లూరి జాహ్నవి

### ప్రధానోపాధ్యాయుడు ఘన సన్మానం భగవద్గీత ప్రదానం

రాయికల్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అందరి బాధ్యత అని రాయికల్ మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి అన్నారు. ఈ మధ్యనే ఇటిక్యాల ఉన్నత పాఠశాలలో 8,వ తరగతి విద్యార్థిని ఊట్నూరి జాహ్నవికి కరాటే కుంగఫూ బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయి గోల్డ్ మెడల్ సాధి%శీ%చిన సందర్భంగా, వృత్తి నిబద్దత తో పని చేస్తూ పాఠశాల సమర్థవంతంగా నడుపుచున్న పాఠశాల గెజిడెట్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ ను రాయికల్ మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి, మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, మాజీ ఎంపిటిసి కొమ్ము రాధ ఆదిరెడ్డి, కార్యదర్శి తోట రాజేష్, రొట్టె శ్రీధర్, కనపర్తి శ్రీనివాస్, మండలోజు శ్రీనివాస్ లు ఘనంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. జాహ్నవికి ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ భగవద్గీత ప్రదానం చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పాఠశాల కు, గ్రామానికి మంచి పేరు తేవాలని, పాఠశాలలో మంచి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం వున్నదని ఇది మన గ్రామానికి, పాఠశాలకు గర్వకారణమని అన్నారు. సమాజంలో చదువుతోనే గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జియావుద్దీన్, ముజాహిద్, శ్రీలత, విద్యార్థిని విద్యార్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కారును వెంబడించి 40 లక్షలు దోపిడీ చేసిన దుండగులు

### నేరస్థుల కారు అదుపుతప్పి బోల్తా - డబ్బులతో పరారైన దుండగులు

చేవెళ్ల..సెప్టెంబర్ 12(వాయిస్ టుడే) కారును వెంబడించి స్టీల్ వ్యాపారి వద్ద 40 లక్షల రూపాయలు దుండగులు దోపిడీకి గురైన ఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు కు చెందిన స్టీల్ వ్యాపారి రాకేష్ అగర్వాల్ తన వ్యాపార లావాదేవీల కోసం వికారాబాద్ వెళ్ళి డబ్బులు తీసుక రావాలని సాయిబాబా, మణి అనే ఉద్యోగులను పంపగా వారు మధ్యానం డబ్బులు తీసుకుని కారులో తిరుగు ప్రయాణం అయ్యారు. శంకర్‌పల్లి మండలం హుస్సేన్‌పూర్ గ్రామ శివారులో ముందుగా ప్లాన్ చేసిన దుండగులు షిఫ్ట్ డిజైర్ కారులో వెంబడించి బాధితుల వాహనాన్ని అడ్డగించి, మాస్కులు ధరించిన ముగ్గురు నేరస్థులు డ్రైవర్ కళ్లలో కారం చల్లి, వెనుక సీటులో కూర్చున్న సాయిబాబాను కత్తితో బెదిరించి దాడిచేసి డ్రైవర్‌ను గాయపరచి, 40 లక్షల రూపాయలున్న బ్యాగ్‌ను తీసుకొని పారిపోయారు.వారు పారిపోతున్న క్రమంలో కొత్తపల్లి గ్రామ శివారులో దుండగుల వాహనం అదుపుతప్పి కల్వర్ట్‌ను ఢీకొని బోల్తా పడింది. వెంటనే నేరస్థులు వాహనాన్ని అక్కడే వదిలి డబ్బులతో పరారయ్యారు. శబ్దం విన్న గ్రామస్తులు అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకర్ పల్లి పోలీసులు, నార్సింగ్ ఏసిపి రమణ గౌడ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలను సేకరించారు. వాహనంలో దుండగులకు చెందిన కొన్ని వస్తువులు, కొంత నగదు లభించగా వాటిని సీజ్ చేశారు. సిసిఎస్, బృందాలతో కలిసి నేరస్థుల కోసం 4 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, శంకర్ పల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నిందితులు వికారాబాద్ నుంచే బాధితులను వెంబడించినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని వెల్లడించారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 13 సెప్టెంబరు 2025



## ఆదిలాబాద్‌కు పోవాలంటే.. మహారాష్ట్రకు పోవాల్నా..?

**రెండు రైల్వే లైన్లను విస్మరిస్తున్న సీఎం**

**హైదరాబాద్-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు ఏపీ విభజన చట్టంలోనిదే..**

**ఆదిలాబాద్ -నిర్మల్-ఆర్మూర్, కరీంనగర్-కాజీపేటకు కొత్త లైన్లు వేయాలి**

**మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్**

హైదరాబాద్, సెప్టెంబర్ 12 : హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్‌లోని కొన్ని ప్రాంతాలకు వెళ్లాలంటే, మహారాష్ట్రకు వెళ్లాల్సి వస్తున్నదని, పెండింగ్‌లో ఉన్న రైల్వే లైన్లపై మాత్రం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించడం లేదని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ మండిపడ్డారు. తెలంగాణభవన్‌లో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతిపాదించిన రెండు లైన్లను విస్మరించి, హైదరాబాద్- అమరావతి గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు ఏర్పాటుపై ప్రచారం చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ విభజన చట్టంలోనే ఈ ప్రతిపాదన ఉందని, ఇందులో సీఎం రేవంత్ గొప్పదనం ఏమీలేదని దుయ్యబట్టారు.

కరీంనగర్ నుంచి హుజూరాబాద్ మీదుగా కాజీపేట, ఆదిలాబాద్- నిర్మల్- ఆర్మూర్ వచ్చే రైల్వే లైన్లకు తాను ఎంపీగా ఉన్నప్పుడే సర్వే, డీపీఆర్ చేయించినట్టు గుర్తు చేశారు. ఇవి పూర్తయితే రాష్ట్రంలో పది జిల్లాలలకు రైల్వే అనుసంధానం పెరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుపై కాంగ్రెస్, బీజేపీలు పట్టించుకోవాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. రెండు కొత్త రైల్వే లైన్లు చేపట్టాలని సీఎం, సీఎస్, ఎస్సీఆర్ జనరల్ మేనేజర్‌కు లేఖ రాస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాసయాదవ్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గాదరి బాలమల్లు పాల్గొన్నారు.



## పుల్లాయికుంట స్మశానవాటిక అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న గుండు చందన పూర్ణచందర్

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 12 : రంగసాయి పేట పుల్లాయికుంట స్మశాన వాటికలో మృతదేహాలను ఖననం చేయడానికి కొత్తగా నాలుగు ఓపెన్ బర్నింగ్ ప్లాట్ ఫారంలను ఏర్పాటు చేయిస్తున్నామని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. శుక్రవారం 42 వ,డివిజన్ లోని పుల్లాయికుంట స్మశాన వాటికలో నిర్మిస్తున్న ఓపెన్ బర్నింగ్ ప్లాట్ఫారం పనులను కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ పరిశీలించినారు.ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ పుల్లాయికుంట స్మశాన వాటికలో బర్నింగ్ ప్లాట్ఫారాలు లేక మృతదేహాలను ఖననం చేయడానికి అసౌకర్యంగా ఉండడం వలన నూతనంగా నాలుగు ఓపెన్ బర్నింగ్ ప్లాట్ఫారాలను జి డబ్ల్యూ ఎం సి నిధుల ద్వారా నిర్మించడం జరుగుతున్నదని అన్నారు. ప్రజలు కాళ్లు కడుక్కోవడానికి, స్నానాలు చేయడానికి స్మశాన వాటిక మెయిన్ గేటు ప్రక్కన 10 నల్లాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మద్దెలకుంట స్మశాన వాటిక, ఆరెకటిక స్మశాన వాటిక లకు కూడా నిధులు మంజూరు అయ్యాయని త్వరలో ఈ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. డివిజన్లో ఉన్న పుల్లాయకుంట, మద్దెలకుంట, సగర, రజక స్మశాన వాటిక లలో కొత్తగా అంతర్గత సిసి రోడ్లను వేయడానికి ఎస్టిమేట్లు సిద్ధం చేయిస్తున్నామని ఆమె తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్మశాన వాటికల అభివృద్ధి పనులకు జి డబ్ల్యూ ఎం సి ద్వారా నిధులను మంజూరు చేయించిన రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి కీ గుండు చందన పూర్ణచందర్ ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని అన్నారు.



## ఘనంగా ఓరియంటల్ ఇన్సూరెన్స్ 79వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వరంగల్ ( వాయిస్ టుడే) సెప్టెంబర్ 12 : దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ బీమా సంస్థల్లో ఒకటైన ఓరియంటల్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ 79 వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా నగరంలోని ములుగు రోడ్డులో గల ఓరియంటల్ ఇన్సూరెన్స్ హనుమకొండ బ్రాంచ్ కార్యాలయంలో శుక్రవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేనేజర్ రాజు మాట్లాడుతూ గత 7 దశాబ్దాలుగా భారతదేశంలో భీమా రంగంలో సేవలందిస్తూ పాలసీదారుల మన్ననలను పొందుతున్న ఓరియంటల్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ 79వ వసంతంలోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉందని అన్నారు. ఇన్ని సంవత్సరాల సుదీర్ఘ విజయ ప్రయాణానికి కారణమైన సహ ఉద్యోగులకు, ఏజెంట్లకు, పాలసీదారులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారాన్ని అందిస్తూ కంపెనీ ఎదుగుదలలో పాలుపంచుకోవాలని కస్టమర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బ్యాచ్ మేనేజర్ కొల్లూరు రాజు తోపాటు అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ భార్గవ్, ఆఫీసర్ శ్రీనివాస్, క్యాషియర్ రాజేంద్రప్రసాద్, కార్యాలయ సిబ్బంది, 50 మంది ఏజెంట్లు మరియు పాలసీదారులు పాల్గొన్నారు.

# నిస్వార్థ ప్రజా నాయకుడు ఓంకార్

**ఎంసిపిఐ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**



తొర్రూరు, సెప్టెంబర్ 12 వాయిస్ టుడే : జీవిత చరమాంకం వరకు పీడిత ప్రజల పక్షాన పోరాడిన మద్దికాయల ఓంకార్ నిస్వార్థ ప్రజా నాయకుడని ఎం సిపిఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పేర్కొన్నారు. ఎం సిపిఐ వ్యవస్థాపకుడు మద్దికాయల ఓంకార్ శతజయంతి సందర్భంగా ఎం సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ లోని తిరుమల గార్డెన్ లో 'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం - ఓంకార్ పాత్ర 'అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అధ్యక్షత వహించగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు గొల్లపల్లి నాగయ్య, సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ సభ్యులు గుర్రం విజయ్ కుమార్ లతో కలిసి గాధగోని రవి కీలకోపన్యాసం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెట్టిచాకిరీని నిర్మూలించాలి, దున్నేవానిదే భూమి అనే నినాదాలతో ప్రజల ముందుకు వచ్చి ఆంధ్ర మహాసభలో 15 ఏళ్ల ఓంకార్ వలెంటీర్‌గా చేరి తరువాతి పోరాటంలో తుపాకీ చేతపట్టి నిజాం పాలనకు ఎదురొడ్డి పోరాడారన్నారు. 1972 నుంచి 83 వరకు మూడుసార్లు సీపీఎం నుంచి, 1985 నుంచి 1994 వరకు రెండుసార్లు ఎంసీపీఐ(యు) నుంచి మొత్తం ఐదుసార్లు (22 సంవత్సరాలు) నర్సంపేట ప్రజలు ఓంకార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని గుర్తు చేశారు. సాగుభూమి, సాగునీరు, ఇళ్ల స్థలాల పంపిణీ, మిగులు భూముల పంపకం, తాగునీరు, నిరుద్యోగ సమస్య, కార్మికుల, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ ప్రజలచే అసెంబ్లీ టైగర్ గా మన్ననలందుకున్నారన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటాన్ని బీజేపీ హిందూ, ముస్లిం కొట్లాటగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఓంకార్ స్ఫూర్తితో పేద ప్రజల పక్షాన ఎం సిపిఐ నికార్సుగా నిలబడుతుందన్నారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఓంకార్ పాత్ర కీలకమని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పతాక స్థాయికి తీసుకువెళ్లడంలో ఆయన ఎనలేని కృషి చేశాడన్నారు. అడవులపై ఆదివాసులకే హక్కులు ఉండాలని నినాదించాడని తెలిపారు. ఓంకార్ స్ఫూర్తితో కమ్యూనిస్టు ఉద్యమాలకు మద్దతుగా నిలవాలని కోరారు. సాయిధ పోరాటానికి సంబంధం లేని బిజెపి విమోచన పేరుతో ప్రజలను మభ్యపెడుతుందన్నారు. సదస్సు అనంతరం తొర్రూరు పట్టణంలో పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సదస్సులో ఎంసిపిఐ నియోజకవర్గ ఇంచార్జ్ గుగులోత్ అరుణ్ నాయక్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాయం చిన్న చంద్రన్న, న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గౌని ఐలయ్య, ఎం సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, నాయకులు మంద రవి వనం సుధాకర్ కుంభం సుకన్య వాస్కుల మట్టయ్య వరికుప్పల వెంకన్న పెద్దార రమేష్ ఎన్ రెడ్డి హంసా రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు నూకల ఉపేందర్ కన్నం వెంకన్న కుసుంబ బాబూరావు, నాగేల్లి కొమురయ్య, గుండబోయిన చంద్రయ్య, మైదం శెట్టి రమేష్, వంగల రాగసుధ, గడ్డం నాగార్జున , కర్ర రాజిరెడ్డి, సావిత్రి , అనిల్ కుమార్, పల్లె మురళి , అంగడి పుష్ప, సాగర్ రాజా సాహెబ్, బుచ్చి రామయ్య, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



## పల్లవి మమతలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోండి

**నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్**

తొర్రూర్ (వాయిస్ టుడే) సెప్టెంబర్ 12 : మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ నగర్ ఆరవ వార్డుకు చెందిన మంగళపల్లి పల్లవి ఇటీవల నోటిఫికేషన్ లో ప్రైమరీ స్కూల్లో ఉద్యోగాన్ని సంపాదించడం. మరియు మంగళపల్లి మమత పల్లె దావకాన దంతాలపల్లి లో అతి చిన్న వయసులో ఉద్యోగాలు సంపాదించడం అభినందనీయమని ఈరోజు అంబేద్కర్ సెంటర్ వద్ద వారికి హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్. టీచర్ యాకయ్య కానిస్టేబుల్ వెంకన్న కలిసి ఘనంగా శాలువా తో సన్మానించి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు కష్టపడి ఇష్టపడి చదివితే ఉన్నంత శిఖరాలు చేరవచ్చు అని ప్రతి ఒక్కరు వీరిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సీనియర్ టీచర్ యాకయ్య, కానిస్టేబుల్ వెంకన్న, రాజశేఖర్, పల్ల ప్రకాష్ ఆర్ఎంపీ డాక్టర్, నరేష్, మల్లయ్య, సురేషు, చంద్రయ్య, రాజు. తదితరులు పాల్గొన్నారు.



## మందకృష్ణను కలిసిన సయ్యద్ రజాలీ

కాజీపేట, వాయిస్ టుడే: ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగను టిపీసిసి కార్యదర్శి, కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ నుండి హైదరాబాద్ వెళ్తున్న మందకృష్ణ ను కాజీపేటలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి రజాలీ కలిసి కాసేపు మాట్లాడారు. ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఎంఆర్పిఎస్ కార్యకర్తలకు ఇచ్చిన ప్రతీ పిలుపులో, కార్యచరణలో స్థానిక ఎంఆర్పిఎస్ కార్యకర్తలకు అండగా ఉంటూ వారికి రజాలీ అందిస్తున్న సహాయసహకారాలను తెలుసుకున్న మందకృష్ణ మాదిగ రజాలీని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రజాలీ మందకృష్ణ మాదిగను శాలువాతో సత్కరించారు. మందకృష్ణను కలిసిన వారిలో శాయంపేట కార్పొరేటర్ మామిండ్ల రాజు, కాంగ్రెస్ నాయకులు నద్దునూరి కుమారస్వామి, భరత్, రవీందర్ రెడ్డి, బబ్లు, బిలాల్ తదితరులు ఉన్నారు.

## మెడికవర్ హాస్పిటల్ రిహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభించిన ఏమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హన్మకొండ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 12 : వరంగల్ హంటర్ రోడ్ లోని మెడికవర్ హాస్పిటల్ లో అత్యాధునిక రిహాబిలిటేషన్ సెంటర్ ను శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు.ముఖ్య అతిధి గా హాజరై న అయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆధునిక సౌకర్యాలు ఉన్న మెడికవర్ హాస్పిటల్ లో అందుబాటులో ఉండటం వల్ల, ఇకపై పేషెంట్లు మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన రిహాబిలిటేషన్ సేవలు పొందగలరని అన్నారు. కార్యక్రమం లో అంతకు ముందు ఎమ్మెల్యే వార్డ్ లలో ఉన్న పేషెంట్లను పరామర్శించి, మెడికవర్ వైద్యులు అందిస్తున్న అంకితభావ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా రిహాబిలిటేషన్ సెంటర్ హెడ్ నమ్రత మాట్లాడుతూ వరంగల్ ప్రజలకు ప్రపంచ స్థాయి రిహాబిలిటేషన్ సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. నగరంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన చికిత్స అందించాలనే లక్ష్యంతో మెడికవర్ హాస్పిటల్ రిహాబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించిందని ఆమె అన్నారు. కార్డియాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ షఫీ, డాక్టర్ కస్తూరి ప్రమీల (గైనకాలజిస్ట్), డాక్టర్ దీపక్ (క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్) లు మాట్లాడుతూ, సెంటర్‌లో లభ్యమయ్యే ఆధునిక ఫిజియోథెరపీ, కార్డియాక్ కేర్, న్యూరో కేర్, పోస్ట్-సర్జికల్ కేర్ వంటి సౌకర్యాల వివరాల ను ఈ సందర్భంగా తెలిపారు.

ఈ సెంటర్‌లో అనుభవజ్ఞులైన వైద్యులు, ఫిజియోథెరపిస్టులు, 24 గంటల నర్సింగ్ సేవలు లభిస్తాయి. కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, న్యూరాలజీ మరియు న్యూరోసర్జరీ, పుల్మనాలజీ, యూరాలజీ, పీడియాట్రిక్స్, ఆంకాలజీ, ప్యాలియేటివ్ కేర్ వంటి విభాగాల్లో రిహాబిలిటేషన్ ప్రాధాన్యతను వైద్యులు వివరించారు. ఈ సేవలు రోగుల రికవరీని వేగవంతం చేయడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికీ దోహదపడతాయనీ అన్నారు. అదనంగా, మెడికవర్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ హోం హెల్త్‌కేర్ సేవలను కూడా ప్రారంభించిందనీ, దీని ద్వారా పేషెంట్లు తమ ఇళ్లలోనే ల్యాబ్ సేవలు, ఫిజియోథెరపీ, నర్సింగ్, డాక్టర్ కన్సల్టేషన్‌లను పొందవచ్చని వారు అన్నారు.

పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తప్పనిసరి

## కోనరావుపేట మండలంలో యూరియా పంపిణీ కేంద్రాల పరిశీలించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) యూరియా కోసం వచ్చే రైతులు తమ వెంట తప్పనిసరిగా పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ తీసుకురావాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. కోనరావుపేట మండలంలోని నిజామాబాద్, సుద్దాల గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల్లో శుక్రవారం రైతులకు యూరియా పంపిణీ చేస్తుండగా, కలెక్టర్ పరిశీలించారు. మండలానికి మొత్తం ఎన్ని బస్తాల యూరియా వచ్చిందని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ను అడిగి తెలుసుకోగా, మొత్తం 1500 బస్తాలు వచ్చిందని కలెక్టర్ దృష్టికి డీఏఓ తీసుకువెళ్ళారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు ఎరువులు వినియోగించాలని సూచించారు. అవసరం ఉన్న మేరకే తీసుకువెళ్లాలని పేర్కొన్నారు.

# నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలి

**అధికారులు స్పందించకపోతే బతుకమ్మ పండుగ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోనే**

**సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య**



తొర్రూరు,సెప్టెంబర్ 12 వాయిస్ టుడే : గత ప్రభుత్వం నిర్మించిన ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ ఇండ్లను పంపిణీ చేయకుండా ప్రజాధనాన్ని వృధా చేయటం సరికాదని తక్షణమే పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని పట్టణ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులో నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు తక్షణమే కేటాయించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలతో కలిసి రెండు పడకగదుల ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జి.నాగయ్య మాట్లాడుతూ, పార్టీ ఆధ్వర్యంలో రెండు పడక గదుల ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు వెంటనే కేటాయించాలని పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, అధికారులు కూడా ఇదిగో రేపు, అదిగో మాపు అంటూ కాలం వెల్లబుచ్చుతున్నారని అన్నారు. అధికారులు కూడా రాజకీయ నాయకుల వలె హామీలు ఇవ్వడం వదిలేయడమేనా అని ఆయన ప్రశ్నించారు. నాడు రాజకీయ నాయకులే అబద్ధాలు ఆడేవారని, ఇప్పుడు అధికారులు కూడా నిజాలు మాట్లాడకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని ఎద్దేవా చేశారు. ఇటీవల రెవెన్యూ డివిజన్ అధికారిని కలిస్తే వారం రోజుల్లో ఈ సమస్య పరిష్కరిస్తానని తొర్రూరు పార్టీ మండల కమిటీకి హామీ ఇచ్చారని ఆ హామీని తక్షణమే నెరవేర్చుకోకపోతే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల అర్హుల అందరినీ కలుపుకొని బతుకమ్మ పండుగ ఈ డబుల్ బెడ్ రూముల్లోనే జరుపుకొని బతుకమ్మ పండుగకు రాజకీయ నాయకులను, అధికారులను ఆహ్వానించి నూతన గృహప్రవేశ ఆతిథ్యాన్ని మీకు అందజేస్తామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ బతుకమ్మ పండుగకు మా కార్యాచరణ ఏమిటో చూపిస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. యాకూబ్, మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీనివాస్, బొల్లం మమత, కొమ్మనబోయిన యాకయ్య, మార్క సాంబయ్య, డోనక దర్గయ్య, గజ్జి రామ్మూర్తి, తిమ్మిడి రవి, కొండ సంపత్, సూర యాకయ్య, వరలక్ష్మి, శోభ, షమీనా, శ్రీలత, అరుణ, స్వరూప, షకీలా, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇళ్లలో ఎమ్మెల్యే నాయిని పర్యటన





**అధికారులతో కలసి రోడ్లు, సైడ్ డ్రైన్, విద్యుత్, నీళ్ల సంపుల పరిశీలిన**

**దళారులను నమ్మి మోసపోవద్దు..**
**ప్రజల మధ్యలోనే స్థితిగతుల సమీక్ష**

హనుమకొండ, వాయిస్ టుడే: నియోజకవర్గ పరిధిలోని బాలసముద్రంలో గల ఇందిరమ్మ రెండు పడకల ఇండ్ల కాలనీలో స్థానిక పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికార యంత్రాంగంతో పర్యటించారు. కాలనీలో పర్యటించి స్థానికంగా ఉన్న కాలనీవాసుల అందరి మధ్యలో అధికారులతో కలసి కావాలసిన మౌలిక వసతులు, సౌకర్యాల కల్పన గురించి ఆరా తీశారు. ప్రధానంగా విద్యుత్తు, మంచి నీరు, డ్రైనేజీ వ్యవస్థ వంటి అంశాలపై దృష్టి సారించాలని యుద్ధ ప్రాధిపతికనా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అనంతరం స్థానిక ప్రజల సమస్యలను ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని మాట్లాడూతూ అకాల వర్షాలతో ఇబ్బంది పడుతున్న బస్తీ వాసుల సమస్యలను పరిష్కరించాలని విద్యుత్, నీరు సరఫరా ఇళ్లను కేటాయించిన తరువాత ఇవ్వాలని ముందు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పట్టాల మంజూరు తరువాత జిల్లా కలెక్టర్ ఆధ్యక్షతన ఎంపీ, మేయర్, కుడా చైర్మన్ అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించామని ప్రాధాన్యత పరంగా తొలుత విద్యుత్ సరఫరా అందించేందుకు 45 లక్షల నిధులను మంజూరు చేశామని తెలిపారు. రానున్న వారం రోజుల్లో టెండర్ ప్రక్రియ పూర్తి అవగానే విద్యుత్ సరఫరా పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. గతంలో స్థానంగా ఉన్న మంచినీటి సరఫరా పైపులకు సంధానం చేసి ఇక్కడ ఉన్న సంపులు (నీటి తొట్టె)లకు సరఫరా కల్పిస్తానని తెలిపారు. కాలనీ ప్రజలను ఇబ్బంది లేకుండా చేసిందుకు ప్రభుత్వం, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీ స్వచ్ఛత విషయంలో రాజీలేకుండా కాలనీలలో చెత్త సేకరణ కుండీలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. నిర్మాణం చేపట్టిన చాలా ఏళ్ల తర్వాత ప్రారంభించిన క్రమంలో చాలా వరకు తలుపులు, కిటికీలను ధ్వంసం చేసియినప్పటికీ మున్సిపాలిటీ నుంచి ప్రత్యేక చొరవతో అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే నాయిని వివరించారు.

**దళారులను నమ్మి మోసపోవద్దు..**

ఇళ్ల పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరగలేదని కానీ ఇంకొంత మందికి ఇళ్లు రావాలని నా దృష్టికి వచ్చిందని ఎమ్మెల్యే నాయిని అన్నారు. రానున్న రోజుల్లో ఇక్కడ అర్హత కలిగిన వారికి తప్పకుండా ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సొంతంగా ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకంలో అర్హులుగా ఎంపిక చేస్తానని తెలిపారు. బాలసముద్రంలో ప్రస్తుతానికి ఎటువంటి రెండు పడకల గదులు లేవని దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. గతంలో పలువురు దళారులు పెద్దమ నుషులుగా చలామణి చేసి చాలా మంది వద్ద డబ్బులు వసూలు చేశారని వారిని గుర్తించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంకా మోసపోయిన వారు ఉంటే ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేస్తే వెంటనే న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తోట వెంకన్న, నాయకులు బంక సరళ సంపత్, బొంత సారంగం, నాయిని లక్ష్మారెడ్డి, రాహుల్ రెడ్డి, ఎమ్మార్వో రవీందర్ రెడ్డి, డిప్యూటి కమిషనర్ రవీందర్, కుడా అధికారులు, గ్రేటర్ వరంగల్ మునిసిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

## మహిళల ముందడుగుతోనే అభివృద్ధి సాధ్యం

**ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలిద్దాము: మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**



జమ్మికుంట సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే): మహిళలు ముందడుగు వేసి అభివృద్ధిని సాధించవచ్చని మున్సిపల్ కమిషనర్ అన్నారు. శుక్రవారం రోజున జమ్మికుంట పట్టణం లో జరిగిన జీవన జ్యోతి పట్టణ సమాఖ్య సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ పట్టణంలో మహిళలు మీరు తీసుకొనే లోన్ తో ఆర్థికంగా ఎదగాలని, జమ్మికుంట మున్సిపాలిటీ ప్లాస్టిక్ నిర్మూలనకు మహిళలు ముందడుగు వేస్తే సంపూర్ణంగా నిర్మూలించవచ్చని ఆయన అన్నారు. మహిళ సంఘాలలో ఉన్న సంఘ సభ్యులకు జ్యూట్ బ్యాగ్స్ అందించామని, మహిళలు కూరగాయలకు, ఎటువంటి షాపింగ్ లకు వెళ్లినప్పుడు వాటినే ఉపయోగించాలని ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిర్మూలించాలని ఆయన సూచించారు. మహిళలు మీరు సంఘం నుండి తీసుకొనే లోన్ ఇప్పటి వరకు 20.00 లక్షలు, ఆది కోటి రూపాయల వరకు తీసుకోవాలని, మహిళలు ఆ లోన్ తో ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడే స్థాయికి ఎదగాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీకాంత్, జీవన జ్యోతి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి, కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీత, సి. ఎల్. అర్పిలు జ్యోతి, మంజుల, టిఎల్ ఫ్ ఆర్పి సరళ తో పాటు సమాఖ్య అధ్యక్షులు పలువురు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ముగిసిన ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు

**విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి - పట్టణ సి ఐ రామకృష్ణ గౌడ్**

జమ్మికుంట సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహిస్తున్న 69వ ఎస్ జి ఎఫ్ పోటీలు మూడు రోజులు ఉత్సాహంగా కొనసాగాయి. శుక్రవారం రోజున ఎస్ జి ఎఫ్ క్లోజింగ్ సెర్మనీ నిర్వహించారు. ఎంఈఓ హేమలత ఆధ్వర్యంలో గెలుపొందిన జట్లకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పట్టణ సీఐ రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం , మానసిక ఉల్లాసం, విద్యార్థులకు ఉపయోగపడుతుందని తెలిపారు. వివిధ పాఠశాల నుండి సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యోదయ, సెయింట్ థామస్,లోటస్ పాండ్, జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి, బాయ్స్ హై స్కూల్ , జడ్.పి.హెచ్.ఎస్ వావిలాల, సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 14 విభాగంలో వాలీబాల్ మొదటి స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి, రెండో స్థానంలో సెయింట్ థామస్, అండర్ 17 వాలీబాల్ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ మొదటి స్థానం, రెండవ స్థానంలో సోషల్ వెల్ఫేర్, అండర్ 14, 17 ఖో ఖో లో మొదటి స్థానంలో సోషల్ వెల్ఫేర్, రెండో స్థానంలో జడ్పీహెచ్ఎస్ కోరపల్లి విద్యార్థులు నిలిచారు, అండర్ 14 కబడ్డీ మొదటి స్థానంలో సెయింట్ థామస్, రెండవ స్థానంలో సోషల్ వెల్ఫేర్, అండర్ 17 కబడ్డీ మొదటి స్థానంలో విద్యోదయ, రెండో స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ కొరపల్లి నిలిచాయి. గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్టు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత తెలిపారు.

## సద్దుల బతుకమ్మ మరియు దసరా పండగలు ఘనంగా నిర్వహించాలి

**అధికారుల రివ్యూ మీటింగ్‌లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

హుజురాబాద్ సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే): రాబోయే సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హుజురాబాద్ లోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రివ్యూ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఆడపడుచులకు పూల పండుగ అయిన సద్దుల బతుకమ్మ నాడు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు దగ్గర ఉండి పనులను పర్యవేక్షించి పండుగ ఘనంగా జరిగేలా చూడాలని అన్నారు. బతుకమ్మ కేంద్రాల వద్ద మహిళలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కనీ విని ఎరుగని రీతిలో దసరా పండుగ నిర్వహించాలని అన్నారు. అలాగే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని, అర్హులైన వారందరికీ నిష్పక్షపాతంగా కేటాయింపులు జరగాలని అన్నారు. హుజురాబాద్ లో విపరీతంగా కోతుల బెడద ఉందని, గతంలో కోతుల వల్ల చాలామంది ఇబ్బందులకు గురైన సంఘటనలతో పాటు ఒక వ్యక్తి మరణించిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. కోతుల బెడదను నివారించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. గురువారం రాత్రి కురిసిన వర్షాలతో జరిగిన విపత్తులో ఆస్తి నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను సూచించారు. వర్షాల వల్ల ఇబ్బందులను ఎదుర్కొన్న కుటుంబాల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలన్నారు.మళ్ళీ వర్షాలు పడే అవకాశం ఉందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి ప్రకృతి విపత్తునైనా ఎదుర్కొనేలా కార్యాచరణ రూపొందించాలని , లోతట్టు ప్రాంతాలలో అధికారులు నిత్యం పర్యవేక్షణ జరపాలని అన్నారు. వర్షాలపై ఎప్పటికప్పుడు తనకు సమాచారం అందించాలని అన్నారు.

## వివిధ ప్రాంతాల్లో వైద్య శిబిరాల నిర్వహణ

**- వర్షాకాల నేపథ్యంలో ప్రజలకు తగు సూచనలు అందజేసిన వైద్య బృందం**




జమ్మికుంట సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే): శుక్రవారం రోజు డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ పర్యవేక్షణలో జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోరపల్లి గ్రామములో డాక్టర్ బిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో 65 మంది గ్రామస్తులకి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరిగినది. 8 మంది జ్వర పీడితులకు రక్త నమూనాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకి సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించి చెప్పడం జరిగింది. వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత మరియు డ్రై డే ల పై అవగాహన కల్పించనైనది. దోమల నివారణ మరియు అవి కుట్ట కుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకి అవగాహన కల్పించనైనది. అదేవిధంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలురులో డాక్టర్ మహోన్నత పటేల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది, చిన్నచిన్న ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 32 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎంపీడీవో విజయ్ కుమార్,డాక్టర్ బిందు, హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,మోహన్ రెడ్డి,హెల్త్ సూపర్ వైజర్ సదానందం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్,ఏఎన్ఎంలు మంజుల, రజిత,మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## టాటా బిల్డింగ్ ఇండియా వారిచే వ్యాసరచన పోటీల నిర్వహణ

ఇల్లందకుంట సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే): శుక్రవారం రోజున ఇల్లందకుంట మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాటా బిల్డింగ్ ఇండియా వారిచే పాఠశాలలోని విద్యార్థులకు స్వీయ ఆధారిత భారతదేశాన్ని నిర్మించడానికి నేను చేసే ఐదు పనులు అనే అంశంపై వ్యాసరచన పోటీని నిర్వహించడం జరిగినది. ఈ వ్యాసరచన పోటీలో పాఠశాల నుండి 120 మంది విద్యార్థులు పాల్గొనగా ఆరవ తరగతి నుండి 8వ తరగతి వరకు జూనియర్ విభాగంలో ప్రథమ ప్రథమ స్థానంలో టి. సూర్య తేజ ఎనిమిదవ తరగతి, ద్వితీయ స్థానంలో పి. భరత్ చంద్ర ఏడవ తరగతి, తృతీయ స్థానంలో ఈ. సాత్విక ఆరవ తరగతి విజయం సాధించి బహుమతులు పొందడం జరిగినది. అలాగే సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి ఎం. రచన 9వ తరగతి, ద్వితీయ స్థానం ఎం. సహస్ర 9వ తరగతి, తృతీయ స్థానం ఈ. అభిరామ్ పదవ తరగతి బహుమతులు పొందడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నస్మీన్, ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే. సత్యం, ఎం. సమిరెడ్డి, జి. అన్నపూర్ణ, డి. ఉమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

## దిగుమతులు లేకనే యూరియా కొరత : ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, సెప్టెంబర్ 12(వాయిస్ టుడే): చైనా దేశం నుంచి యూరియా దిగుమతులు లేకపోవడం కారణంగా యూరియా కొరత ఏర్పడిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. బెజ్జంకి మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలానికి చెందిన 38 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 11,70,500 రూపాయల విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చైనా నుంచి దిగుమతులు లేకనే యూరియా సమస్య తలెత్తిందన్నారు. యూరియా కొరత తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే పరిమితం కాలేదని, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఈ సమస్యతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ యూరియా సమస్య ఉందని ఆయన స్పష్టం చేశారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం యూరియా సమస్యను తీర్చేందుకు ప్రయత్నిస్తున్నదని ఆయన చెప్పారు. యూరియా సమస్య విషయంలో రైతులు అపోహలకు గురికావద్దని ఆయన కోరారు.బీఆర్ఎస్ హయాంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చెక్కుల పంపిణీని వేగవంతం చేసిందన్నారు.మానకొండూర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 19 విడుతల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి ఎంపీడీవో ప్రవీణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గ దామోదర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ పాల్గొన్నారు.



## తెలంగాణ ముదిరాజ్ మహాసభ నూతన జిల్లా కార్యవర్గ నియామకం

కరీంనగర్,సెప్టెంబర్ 12(వాయిస్ టుడే):కరీంనగర్ జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ నూతన కార్యవర్గాన్ని జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గీకురు రవీందర్ నియామకం చేశారు.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం సలహా మేరకు నియామకం చేసినట్లు గీకురు రవీందర్ తెలిపారు.ఈ సందర్భంగా గీకురు రవీందర్ మాట్లాడుతూ ముదిరాజ్ మహాసభ సంస్థాగతంగా బలంగా ఉండడమే గాక గత కొంతకాలంగా ముదిరాజుల అభ్యున్నతి కోసం విశేష కృషి చేసిందన్నారు.మిగతా పూర్తి స్థాయి కార్యవర్గాన్ని కూడా అతి త్వరలోనే నియామకం చేస్తామని అధ్యక్షులు తెలిపారు.జిల్లా ఉపాధ్యక్షులుగా బండారి నరేందర్ ముదిరాజ్, జెట్టి బాలయ్య ముదిరాజ్ (కరీంనగర్), రాయిశెట్టి చంద్రయ్య ముదిరాజ్ (సైదాపూర్), చీకట్ల రాజశేఖర్ ముదిరాజ్ (చొప్పదండి),మామిడి వెంకటయ్య (తిమ్మాపూర్) లను,కార్యదర్శులుగా కుంభం మల్లయ్య ముదిరాజ్,పిట్టల మహేందర్ ముదిరాజ్,చొప్పరి తిరుపతి ముదిరాజ్ లను,కోశాధికారిగా గుంటుక శంకర్ ముదిరాజ్,గౌరవ అధ్యక్షులుగా కొలకాని నరసయ్య ముదిరాజ్,ముఖ్య సలహాదారునిగా పిట్టల లింగయ్య ముదిరాజ్ లను నియామకం చేశారు.ఈ నియామకంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పండుగ నాగరాజు ముదిరాజ్,యువత విభాగం అధ్యక్షులు రెడ్డి సురేష్ ముదిరాజు, జిల్లా అధ్యయన వేదిక అధ్యక్షులు బండారి భూమేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.



## 130 మంది మందు బాబులకు జరిమానా

**- మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా**
**- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్**

వేములవాడ, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 130 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శుక్రవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 130 మందిలో 70 మంది ద్వీచక వాహనదారులకు ఒక్కొక్కరికి 2000 రూపాయలు,30 మంది ద్విచక్ర వాహనదారులకు ఒక్కఒక్కరికి 5000 రూపాయలు 30 మంది టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనదారులకు ఒక్కొక్కరికి 10,000 రూపాయల జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. సి.ఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని, ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## పాన్ షాప్,కిరాణా షాప్‌లలో పోలీసు నార్కోటిక్ జగిలాలతో ఆకస్మిక తనిఖీలు

వేములవాడ, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే): మత్తు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని, ప్రభుత్వం నిషేధించిన గంజాయి,మరే ఇతర మత్తు పదార్థాల గురించి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ పరిధిలో ఉన్న ఉన్న పాన్ షాపులలో,కిరాణా షాప్ లలో మత్తు పదార్థాలను గుర్తించే పోలీస్ నార్కోటిక్ జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు.

ఎస్.ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ.. జిల్లాలో జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని,జిల్లాలో విన్నూత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలుగు ఆనార్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందువలన పట్టణ పరిధిలో ఉన్న పాన్ షాప్ లలో గంజాయి పదార్థాలను గుర్తించే జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని,జిల్లాలో గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న, ఇతరులకు విక్రయించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎవరైనా వ్యక్తుల వద్ద,పాన్ షాప్ లలో కిరాణా షాపుల్లో మరే ఇతర షాపుల్లో నైనా ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి**

కరీంనగర్,సెప్టెంబర్ 12(వాయిస్ టుడే): అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ 31 డివిజన్ కోతి రాంపూర్ పోచమ్మ వాడలో స్థానిక సమస్యలపై ఇంటికి తిరిగి సర్వే చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి మాట్లాడుతూ ఏంటి సర్వేలో మహిళలు అనేక సమస్యలు మా దృష్టికి తీసుకువచ్చారని అన్నారు పెన్షన్స్ రావడం లేదు గ్యాస్ సిలిండర్లో 500 ఇస్తామని అన్నారు. ఆ డబ్బులు పడడం లేదు.ఇందిరమ్మ ఇండ్లు రావడం లేదు. వీధి దీపాలు రావడం లేదు మున్సిపాలిటీ వారు మోరీలు తీయడం లేదు దోమల బెడద విపరీతంగా ఉంది దోమల బాధతో రకరకాల జబ్బులు వస్తున్నాయి వైరల్ ఫీవర్లు వస్తున్నాయి. కరీంనగర్ టౌన్ స్మార్ట్ సిటీ అని చెప్తారు, పేరుకే స్మార్ట్ సిటీ కానీ వాడల కెళ్ళి చూస్తే మొత్తం మురికి వాడలు కొన్ని ఏరియాలలో రోడ్డు సరిగ్గా లేవు కొన్ని ఏరియాలలో మంచినీరు రావడం లేదు మంచినీళ్లు మొత్తం మురికి నీరు లాగా వస్తున్నాయి. ఆ నీరు తాగిన ప్రజలు జ్వరాల బారిన జబ్బుల బారిన పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.